APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 25-10-2024 | సంపుటి : 15 | సంచిక : 115 | పేజీలు : 12 | వెల : 5/-



బీఆర్ఎస్ కీలక నేతలంతా అరెస్టు కానున్నారా?

2లో



హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన రియల్ కంపెనీ

2లో

# వ్యతిరేక 'కథలు' లేనట్టేనా..!

- అవమానం తొలగించుకొని ఆల్‌రైట్ స్థాయికి చేరిన రేవంత్!
- సొంత నిర్ణయాలతో ప్రజా వ్యతిరేకత తెస్తున్నారని ఢిల్లీ పెద్దల భావన
- రాజధాని ఢిల్లీ కేంద్రంగా రాజకీయ స్రవంతిలో గుసగుసలు



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు అనుకోకుండానే కలిసి వచ్చిన అవకాశంతో చెక్ పెట్టారు. దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా తనపై జరుగుతున్న దుష్ప్రచారం, ఒకింత అవమాన పర్వానికి ఆయన పరోక్షంగా క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ యువనేత ప్రియాంక గాంధీ నామినేషన్ పర్వం సందర్భంగా ఈ సంఘటన చోటు చేసుకుంది. గత కొంతకాలంగా సోషల్ మీడియా లో ఊహించని రీతిలో రేవంత్ రెడ్డి పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే! హైడ్రా కూల్చివేతలు, గ్రూప్ వన్ రిక్రూట్మెంట్ లోని జీవో 29 కారణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీలు ముఖ్యంగా విద్యార్థులు రోడ్డెక్కడం సహా వివిధ అంశాల్లో తీవ్ర వ్యతిరేకతని సీఎం రేవంత్ రెడ్డి ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ ఈ విషయం ఢిల్లీ పెద్దలకు కూడా చేరింది అనేది ఈ వ్యతిరేక ప్రచారంలోని సారాంశం. యువ నేతగా అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రి పదవిని కట్టబెడితే రేవంత్ సొంత నిర్ణయాలు తీసుకుంటూ తక్కువ కాలంలోనే ప్రజా వ్యతిరేకతని సొంతం చేసుకున్నారని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నట్లుగా సోషల్ మీడియా లో రాజకీయ స్రవంతిలో గుసగుసలు వినిపించాయి. ఈ కారణాలనే పేర్కొంటూ రేవంత్ కి ఢిల్లీలో అపాయింట్మెంట్ కరువైందని అందుకే ఇటీవల కాలంలో తరచుగా ఢిల్లీ వెళ్తున్న పార్టీ అధినేత్రి సోనియా ముఖ్య నేతలైన రాహుల్ ప్రియాంకల దర్శనం దొరకడం లేదని రేవంత్ రెడ్డికి ఇది ఊహించని పరిణామం. ఒకింత అవమానం అనేది ప్రచారం జరిగింది. అయితే, తాజాగా ప్రియాంక గాంధీ నామినేషన్ ఈ ప్రచారానికి చెక్ పెట్టింది. తన సోదరుడైన రాహుల్ గాంధీ రాజీనామా చేయడంతో ఏర్పడిన వయనాడు ఎంపీ స్థానంలో పోటీ చేసే అవకాశం నేపథ్యంలో తాజాగా బుధవారం ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. పార్టీ తరఫున ముఖ్య నేతలు హాజరైన ఈ కార్యక్రమానికి రేవంత్ రెడ్డి సైతం హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా పార్టీ ముఖ్యనేతలై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీలకు నమస్కరించారు. వారికి పార్టీ కండువాలు కప్పారు. ఈ పరిణామాలన్నింటినీ ఉటంకిస్తున్న రేవంత్ అనుచర వర్గం ఢిల్లీ కేంద్రంగా రేవంత్ పట్ల జరుగుతున్న ప్రచారం నిజం కాదని ప్రచారంలో పెట్టింది.

## ఖబడ్దార్ రేవంత్!

- కాంగ్రెస్ కార్యకర్త పేరుతో పోస్టర్ కలకలం
- సిరిసిల్ల పట్టణంలో వెలిసిన పోస్టర్‌పై చర్చ

2లో

## ప్రతిపక్షాలను బతకనిస్తారా లేదా!

- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూటి ప్రశ్న?
- అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరాలని రూల్ ఉందా?
- రాహుల్ చెప్పిన పాంచ్ న్యాయ్‌లో చెప్పిందేమిటి? చేస్తున్నదేంటి?



2లో



## రైతుల కోసం జైలుకైనా వెళ్తాం!

- ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం
- ఆదిలాబాద్ రైతుధర్నాలో మండిపడ్డ బీఆర్ఎస్ ఛీఫ్ కేటీఆర్.
- చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా మిగలడు
- పోలీసులు,అధికారులు ఎక్స్‌ట్రాలు చేస్తే,రాసిపెట్టిమిత్తితో సహాఇస్తాం!
- పోలీసోళ్ల కుటుంబ సభ్యులు కూడా ధర్నాలు చేసే పరిస్థితి

2లో




## గ్రేటర్ ప్రజలకు శుభవార్త

- వన్ టైమ్ సెటిల్మెంట్!
- ఈ ఆఫర్ ఎవరికి వర్తిస్తుంది?
- నగరంలో నల్లాబిల్లుల అమౌంట్ సరిగా వసూలు కాని నేపథ్యం

2లో

## రెండు రోజుల్లో మీరే చూస్తారు?

- దీపావళికి ముందే మంత్రి పొంగులేటి పొలిటికల్ బాంబు
- బావ,బావమరుదులిద్దరు పబ్లిసిటీతో పబ్బం గడుపుతున్నారు!
- గత ప్రభుత్వంచట్టాలు ఉల్లంఘించి చేసిన పనుల రికార్డులు సిద్ధం!
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయి.
- సుమారు 8 నుంచి10 ప్రధాన అంశాల్లో చర్యలు ఉంటాయి



2లో

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు!

- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ప్రభుత్వానికి సహకరించాలంటూ ఉద్యోగులను కోరిన సీఎం
- డీఏలపై స్పష్టత ఇవ్వని నేపథ్యం
- రేపటికి వాయిదాతో ముగింపు



2లో

## సింగరేణి కార్మికులకు నేడే దీపావళి !

- బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- గత ఏడాది కన్నా 50 కోట్లు అధికం
- ప్రతి కార్మికునికి 93,750 చెల్లింపు



2లో

# రైతుల కోసం జైలుకైనా వెళ్తాం!

- ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం
- ఆదిలాబాద్ రైతుధర్నాలో మండిపడ్డ బీఆర్ఎస్ ఛీఫ్ కేటీఆర్.
- చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా మిగలడు
- పోలీసులు,అధికారులు ఎక్స్ట్రాలు చేస్తే,రాసిపెట్టిమిత్తితో సహాఇస్తాం!
- పోలీసోళ్ల కుటుంబ సభ్యులు కూడా ధర్నాలు చేసే పరిస్థితి

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఖానాపూర్‌లో రెండు వేల ఇండ్లు కూల్చేందుకు వెళ్లారు.కాంగ్రెస్ నేతలను ఉరికించి కొట్టే రోజులు వస్తున్నాయి పోలీసులైనా, అధికారులైనా ఎక్స్ట్రాలు చేయొద్దు ఆదిలాబాద్ రైతుధర్నాలో మండిపడ్డ బీఆర్ఎస్ ఛీఫ్ కేటీఆర్. రాష్ట్ర ప్రజలు, రైతులసంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతుల ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. డిచ్‌పల్లిలో రోడ్డెక్కిన మహిళలుడిచ్‌పల్లి వద్ద



కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారని, ఏం కష్టమొచ్చింది అని దిగి అడిగానని కేటీఆర్ చెప్పారు. వాళ్లు పోలీసోళ్ల కుటుంబ సభ్యులని, వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారని తెలిపారు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల కుటుంబ సభ్యులు కూడా ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు.

**చీటింగ్ కేసు పెడితే ఒక్కడూ మిగలడు**

ఈసందర్భంగాకేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు సమయం పట్టిందన్నారు. డిచ్‌పల్లిలో రోడ్డెక్కిన మహిళలు డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారని, ఏం కష్టమొచ్చింది అని దిగిఅడిగానని కేటీఆర్ చెప్పారు వాళ్లు పోలీసోళ్ల కుటుంబ సభ్యులని, వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారని తెలిపారు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల కుటుంబ సభ్యులు కూడా ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు.

**ఎక్స్ట్రా చేస్తే రాసిపెట్టి మిత్తితో సహా ఇస్తాం!**

అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఇలాంటి కిరాతక పనులు బీఆర్ఎస్ పాలనలో చేయలేదని, మంత్రినో, కంత్రినో ఫోన్ చేస్తే ఆగం కాకండి. న్యాయం ధర్మం ప్రకారం నడుచుకోండి అని పోలీసులకు కేటీఆర్ సూచించారు. పోలీసులైనా, అధికారులైనా ఎక్స్ట్రాలు చేస్తే పేర్లు రాసిపెట్టిమిత్తితో సహాఇస్తామన్నారు.

**రైతులమీద కేసులుపెడితే ఊరుకునే ప్రసక్తే లేదు**

ఆదిలాబాద్‌లో ఖానాపూర్ చెరువు వద్ద 2 వేల ఇండ్లు కూలగొట్టేందుకు అధికారులు వెళ్లారని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆ ఇండ్లకు పర్మిషన్లు, పట్టాలు ఇచ్చారని కేటీఆర్ అన్నారు. ఇల్లు కూలగొడితే ఎవడన్న ఊకుంటాడా? రైతుల మీద కేసులు పెడుతాం అంటే ఊరుకునేందుకు సిద్ధంగా లేమని కేటీఆర్ తేల్చిచెప్పారు.



# ఖబడ్దార్ రేవంత్!

- కాంగ్రెస్ కార్యకర్త పేరుతో పోస్టర్ కలకలం
- సిరిసిల్ల పట్టణంలో వెలిసిన పోస్టర్‌పై చర్చ

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్త పేరుతో కట్టిన పోస్టర్ తీవ్ర కలకలం సృష్టించింది. గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మాయమాటలు చెబుతోంది. రేషన్ కార్డులు ఇస్తామని ఇంకా ఇవ్వడం లేదు. తెలివి ఉన్న ముఖ్యమంత్రి అయితే రేషన్ కార్డుల విషయంపై ఆలోచించాలని రాశారు. వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్త పేరుతో పోస్టర్ ప్రత్యక్షమైంది. ఈ పోస్టర్‌లో గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు రాలేదు, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు వస్తాయని అనుకున్నాం. రేషన్ కార్డు లేక, లేబర్ కార్డ్ రావడం లేదు. ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా ఉన్నాం. తెలివి ఉన్న ముఖ్యమంత్రి అయితే ముందుగా రేషన్ కార్డు సమస్యను తీర్చండి. గత ప్రభుత్వం మాదిరిగానే మాయమాటలు చెప్పి, ప్రజలకు నమ్మక ద్రోహాన్ని చేయకండి. ఖబడ్దార్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్.. అని పోస్టర్ కట్టారు. దీంతో, ఈ పోస్టర్‌పై ప్రజల్లో చర్చ నడుస్తోంది అయితే, బీఆర్ఎస్ నేతలే ఇలా పోస్టర్లు కట్టారంటూ స్థానిక కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.

# సింగరేణి కార్మికులకు నేడే దీపావళి !

- బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- గత ఏడాది కన్నా 50 కోట్ల అధికం
- ప్రతి కార్మికునికి 93,750 చెల్లింపు

**నీలగిరి వార్త - పొలిటికల్ బ్యూరో :**
దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను నేడు (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో చేసుకున్నా ఒప్పందానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు. కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన చేసింది. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూ-



పాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,750లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్లను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ పర్సనల్ మరియు ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# బీఆర్ఎస్ కీలక నేతలంతా అరెస్టు కానున్నారా?

**కాక రేపుతున్న మంత్రి పొంగులేటీ చేసిన కీలక వ్యాఖ్యలు**

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో కొన్ని రోజులుగా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ లా మారిందని చెప్పుకొవచ్చు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ ను ఒక వైపు టార్గెట్ చేస్తునే, మరోవైపు మరోవైపు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు దిశగా చర్యలు చేపట్టింది. ఇదిలా ఉండగా ఇప్పటికే ఒక వైపు తెలంగాణలో కొండా సురేఖ వ్యాఖ్యలపై దుమారంలో పాటు, హైడ్రాపై కూడా రచ్చ నడుస్తోంది. ఈ క్రమంలో తాజాగా, మంత్రి సౌత్ కోరియాలోని సియోల్ నుంచి చేసిన వ్యాఖ్యలు ప్రస్థుతం కాక రేపుతున్న నేపథ్యం.దీపావళికి ముందు తెలంగాణలో పొలిటికల్ బాంబులు పేలుతాయన్నారు. అంతే కాకుండా బీఆర్ఎస్ పార్టీకీ చెందిన కీలక నేతలు అరెస్ట్ అవుతారంటూ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతే కాకుండా తాము కేవలం ఆరోపణలు చేయడం లేదని, ఆధారాలతో సహా ప్రజల ముందు బీఆర్ఎస్ చేసిన తప్పిదాలను ఉంచుతామని కూడా పొంగులేటీ వ్యాఖ్యలు చేశారు.

# ప్రతిపక్షాలను బతకనిస్తారా లేదా!

- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూటి ప్రశ్న?
- అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరాలని రూల్ ఉందా?
- రాహుల్ చెప్పిన పాంచ్ న్యాయ్‌లో చెప్పిందేమిటి? చేస్తున్నదేంటి?



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరాలని రూల్ ఉందా? ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యం బతుకుతుందా? ప్రతిపక్షాలు బతుకుతాయా? అని ప్రశ్నించారు తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్టానానికి లేఖ రాశారు జీవన్ రెడ్డి. అభివృద్ధి పేరిట రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు అని విమర్శించారు. రాహుల్ గాంధీ విడుదల చేసిన పాంచ్ న్యాయ్ మేనిఫెస్టోలో ప్రజా ప్రతినిధులు పార్టీ ఫిరాయింపులు చేస్తే వారి సభ్యత్వం రద్దు చేయాలన్నారు. కానీ రాహుల్ గాంధీ మాటను పక్కన పెట్టి రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నుంచి నా రాజకీయ జీవితం ప్రారంభం అయ్యింది.ఇందిరాగాంధీ మరణం తరువాత నేను కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యాను అన్నారు. 40 ఏండ్లుగా కాంగ్రెస్ కోసం పని చేస్తున్నాను. 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను అన్నారు. జగిత్యాలలో కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అంటే కాంగ్రెస్ అనే విధంగా పేరు తెచ్చుకున్నానన్నారు. నేను అసెంబ్లీ ఎన్నికల్లో గెలవక పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.ఎమ్మెల్యేలు ఎందుకు పార్టీ ఫిరాయిస్తున్నారో తెలవదు కానీ పార్టీ మారుతున్నారు అన్నారు. తల్లి లాగా పార్టీని భావించాను కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. రాహుల్ గాంధీ చెప్పిందేమిటి?మనవాళ్ళు చేస్తున్నది ఏంటి?కేసీఆర్ చేసిందే,మన వాళ్ళు మళ్ళీ అదే చేస్తున్నారు అని లేఖలో పేర్కొన్నారు.

# గ్రేటర్ ప్రజలకు శుభవార్త

- వన్ టైమ్ సెటిల్మెంట్!
- ఈ ఆఫర్ ఎవరికి వర్తిస్తుంది?
- నగరంలో నల్లాబిల్లుల అమౌంట్ సరిగా వసూలు కాని నేపథ్యం




**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజలు చాలా బిజీగా ఉంటారు. రాష్ట్రంలో ఉన్న వారంతా బిజీగానే ఉంటారు. ఐతే గ్రేటర్ వారికి బిజీ మరింత ఎక్కువగా ఉంటుంది. సమయమంతా ట్రాఫిక్ జామ్ లోనే అయిపోతూ ఉంటుంది. దాంతో వారు కొన్ని రకాల బిల్లులను చెల్లించే విషయంలో ఆలస్యం చేస్తుంటారు. దాంతో అవి ఎప్పటికప్పుడు పెండింగ్ అవుతూ ఉంటాయి. ఎలాగైనా వారితో బిల్లులు కట్టించుకోవాలని ప్రభుత్వం కనెక్షన్ కట్ చేస్తామని వార్నింగ్ ఇస్తుంది. అయినప్పటికీ చాలా మంది టైమ్ లేదు అని వాయిదా వేస్తుంటారు. అలాంటి వారి కోసం ప్రభుత్వం మరో ఆప్షన్‌తో వచ్చింది. అదే వన్‌టైమ్ సెటిల్మెంట్! గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నల్లా బిల్లులు చెల్లించని వారికి ప్రభుత్వం ఈ వన్‌టైమ్ సెటిల్మెంట్ ఆఫర్ తెచ్చింది.హైదరాబాద్, సికింద్రాబాద్ లో పెండింగ్ నల్లా బిల్లులు చెల్లించేలా ఈ ప్లాన్ ఉంది. ఇందులో భాగంగా ప్రజలు అసలు బిల్లు కడితే సరిపోతుంది. అందువల్ల వారికి లేట్ ఫీజు, అసలు మీద వడ్డీ వంటివి ఉండవు. అందువల్ల అదనపు భారం లేనట్లే. ఈ నెల 31లోగా పెండింగ్ నల్లా బిల్లులను మెట్రో వాటర్ బోర్డుకి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం గ్రేటర్ ప్రజలకు సూచించింది.

**ఆఫర్ ఎవరికి వర్తిస్తుంది?**

ఇళ్లలో వారికీ, ఇళ్లలో ఉండని వారికీ (నాన్ డొమెస్టిక్), వ్యాపారులకూ, పరిశ్రమలకూ, వాణిజ్య సంస్థలకూ, బల్క్ ఎంఎస్ బీ కేటగిరీ కనెక్షన్లకూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలకూ ఈ వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ వర్తిస్తుంది. ఇలాంటి అవకాశం ఎప్పుడో గానీ ఇవ్వరు. మంచి చాన్స్. ఈ దెబ్బతో వడ్డీలూ, ఫీజులూ లేకుండా బిల్లులు చెల్లించేసి భారం దింపేసుకోవచ్చు. ఇంకో 6 రోజులే టైమ్ ఉంది. మర్చిపోకుండా ఈ పని పూర్తి చేసుకోవడం మేలు. లేదంటే మళ్లీ చాలా భారం అయిపోతుంది అని మెట్రోపాలిటీ వాటర్ సప్లై అండ్ సెవరేజ్ బోర్డు అధికారులు చెబుతున్నారు. కొంతకాలంగా ట్విన్ సిటీస్ నుంచి నల్లా బిల్లుల అమౌంట్ సరిగా రావట్లేదు. ప్రభుత్వం మాత్రం నల్లా సప్లై చేస్తోంది.మరి బిల్లులు ఎందుకు చెల్లించట్లేదు అనే అంశంపై చర్చ జరిగింది. దీనికి బ్రేక్ వేసి, ప్రజల్లో యాక్టివ్ నెస్ పెంచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిసింది.



# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు!

- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ప్రభుత్వానికి సహకరించాలంటూ ఉద్యోగులను కోరిన సీఎం
- డీఏలపై స్పష్టత ఇవ్వని నేపథ్యం
- రేపటికి వాయిదాతో ముగింపు

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ప్రభుత్వానికి సహకరించాలంటూ ఉద్యోగులను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గురువారం ఉద్యోగ సంఘాలతో సమావేశమైన సీఎం ఆర్థికేతర అంశాలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. సబ్ కమిటీ ఛైర్మన్‌గా భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉద్యోగుల సమస్యలపై త్వరలో సబ్ కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రేపు సాయంత్రంలోపు డీఏలపై స్పష్టత ఇస్తామని రేవంత్ తెలిపారు. భేటీ అనంతరం జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ,
51 డిమాండ్లపై సీఎం మాతో చర్చించారని
11 ఏళ్ల తర్వాత మంచి చర్చలు జరిగాయన్నారు. గతంలో ఇలాంటి చర్చలు జరగలేదన్నారు. 317 జీవో, హెల్త్ కార్డులు, డీఏలు, పీఆర్సీ, సీపీఎస? విధానంప కూడా చర్చించినట్లు ఆయన తెలిపారు. దీపావళి తర్వాత కేబినెట్ సబ్ కమిటీ 51 సమస్యలపై చర్చిస్తుందని తెలిపారు.



# రెండు రోజుల్లో మీరే చూస్తారు?

- దీపావళికి ముందే మంత్రి పొంగులేటి పేల్చిన పొలిటికల్ బాంబు
- బావ,బావమరుదులిద్దరు పబ్లిసిటీ తో పబ్బం గడుపుతున్నారు!
- గత ప్రభుత్వంచట్టాలు ఉల్లంఘించి చేసిన పనుల రికార్డులు సిద్ధం!
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయి.
- సుమారు 8 నుంచి10 ప్రధాన అంశాల్లో చర్యలు ఉంటాయి

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
మాజీ మంత్రులు, వారి తొత్తులు మూసి వెంట ఖబ్జాలు చేశారని,అవి ఖాళీ చేపిస్తుంటే పెయిడ్ ఆర్టిస్టులను పెట్టుకుని వారు, వీరు ఏడ్చినట్టు యాక్టింగ్ చేస్తున్నారని, బావ, బావ మరుదులిద్దరు పబ్లిసిటీతో పబ్బం గడుపుతున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆయన సియోల్‌లోఓ తెలుగుచానల్ కుఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలుచేశారు. ఈ సందర్భంగా ఆయన పబ్బం గడుపుకోవడానికి మూసీ పేరిట రాజకీయం చేస్తున్నారని తప్పు చేస్తే ఉపేక్షించమని, తప్పు చేయకుండా అరెస్ట్ చేయడం తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని అన్నారు. గత ప్రభుత్వంలో చట్టాలు ఉల్లంఘించి చేసిన పనుల రికార్డులు సిద్ధం చేశామని, తప్పులు చేసి ఇంకా గుసా ఇస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలు ప్రజలకు చెప్పాలన్నదే తమ ఉద్దేశ్యమని, రెండు రోజుల్లో ఏం జరుగుతుందో? మీరే చూస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాగా దీపావళికి ముందే



రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ బాంబు పేల్చారు. దక్షిణకొరియా రాజధాని సియోల్‌లో హాన్ నది పునరుజ్జీవనంపై అధ్యయనానికి వెళ్లిన పొంగులేటి అక్కడ ఓ తెలుగు చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకటి రెండు రోజుల్లో రాజకీయ బాంబులుపేలబోతున్నట్లు ప్రధాన నేతలకు పెద్ద షాక్ ఇవ్వబోతున్నట్లు చెప్పారు. ఫోన్ ట్యాపింగ్,కాళేశ్వరం, ధరణి వంటి సుమారు 8 నుంచి10 ప్రధాన అంశాల్లో చర్యలు ఉంటాయన్నారు. ఇందుకు సంబంధించి అన్ని సాక్ష్యాధారాలతో ఫైళ్లు కూడా సిద్ధం చేశామని తెలిపారు. సియోల్ నుంచి హైదరాబాద్ చేరేలోపే ఈ చర్యలు ప్రారంభమవుతాయన్నారు.
ఇది కక్ష్యసాధింపు కాదని పూర్తి ఆధారాలతో సర్కారు చర్యలు తీసుకోబోతోందని స్పష్టం చేశారు. తప్పు చేసింది ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి విచారణ దాదాపు పూర్తయిందని, మొత్తానికి ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఎలాంటి చర్యలు లేవని ప్రజలు భావించవద్దని, వారు కోరుకునే విధంగా పూర్తి ఆధారాలతో ముందుకు రాబోతున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ధరణి అనే భూతాన్ని తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టారని, విదేశీ కంపెనీలకు కోట్ల భూములను తాకట్టు పెట్టారని, ధరణి పేరుతో ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చాక ధరణిని బంగాళా ఖాతంలో వేస్తాం అని చెప్పామని చెప్పినట్లుగానే ధరణిని మారుస్తున్నామని అన్నారు. విదేశీ కంపెనీ కబంధహస్తాల నుంచి కేంద్రంలోని ఎన్ఐసికి అప్పగిస్తున్నామన్నారు. 2024 కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకు వస్తున్నామని, 15 దేశాల్లోని మంచి రెవెన్యూ అంశాలను తీసుకుని డ్రాఫ్ట్ తయారు చేశామని చెప్పారు. ఇప్పటికే డ్రాఫ్ట్ కు తుది మెరుగులు దిద్దామన్నారు. డిసెంబర్ నుంచి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమలులోకి తెస్తామన్నారు. ధరణిలోని 36 మ్యాడుల్స్ తొలగించి సింగిల్ డిజిట్‌లో మ్యాడుల్ తెస్తున్నామని, పార్ట్ బి లోని 13 లక్షల ఎకరాల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గతప్రభుత్వం పెద్దలు తమ తొత్తులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను వెలికి తీస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన రియల్ ఎస్టేట్ కంపెనీ

**స్వ్కేర్ అండ్ యాడ్స్ ఫామ్‌హౌస్ విల్లాల పేరుతో భారీ మోసం**

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కంపెనీ బిచాణా ఎత్తేసింది. స్వ్కేర్ అండ్ యాడ్స్ ఫామ్‌హౌస్ విల్లాల పేరుతో భారీ మోసం జరిగినట్టు వెలుగులోకొచ్చింది. స్వ్కేర్ అండ్ యాడ్స్ యాజమాన్యం పై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. స్వ్కేర్ అండ్ యాడ్స్ యజమాని బైరా చంద్రశేఖర్‌ను అరెస్ట్ చేశారు. బైరా చంద్రశేఖర్ తో పాటు నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులో ఫామ్‌హౌస్‌లు, విల్లాల పేరుతో డబ్బులు వసూలు చేసి ఈ రియల్ ఎస్టేట్ కంపెనీ బోర్డు తిప్పేసింది. రూ.24 కోట్లు వసూలు చేసి బైరా చంద్రశేఖర్ చేతులెత్తేశాడు. ఫామ్‌హౌస్, విల్లా కోసం పెట్టుబడి పెడితే రెట్టింపు డబ్బులు ఇస్తామంటూ మోసం చేసి డబ్బులు వసూలు చేశారని బాధితులు లబోదిబోమంటున్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





# 22 కుల సంఘాల ప్రతినిధులతో కూడిన స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ



ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (24 అక్టోబరు )

ఎమ్మిగనూరు పట్టణం నాయకుల సమావేశం ఈరోజు పట్టణంలోని వాల్మీకి సంక్షేమ భవన్ స్థల ఆవరణలో జరిగింది. ఈ సమావేశంలో స్మశాన వాటిక భూమి పరిరక్షణకు తీసుకోవ లసిన చర్యలను గురించి నాయకులు చర్చించడం జరిగింది.అనంతరం పరిరక్షణ కమిటీ నాయకులు ఎమ్మిగనూరు టౌన్ సిఐ సుదర్శన్ రెడ్డి కలసి సాధ్యమైనంత తొందరగా స్మశాన వాటిక భూమి సరిహద్దుల్లో ఉన్న వారు తమ స్థలాలను సర్వే చేయించుకొని తమ హద్దుల్లో ఉండేలా చేసి స్మశాన వాటిక భూమి పరిసరాల్లో ఎటువంటి సరిహద్దు ఘర్షణలకు తావు లేకుండా చేయాలని సీఐ కోరడం జరిగింది. ఇందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని సిఐ తెలియజేస్తూ పరిరక్షణ కమిటీ నాయకులు కూడా స్మశాన వాటిక భూమి సరిహద్దుల్లో ప్రహరీ గోడ నిర్మాణానికి పూనుకోవాలని ఇందుకు అవసరమైన ఆర్థిక నిధుల కోసం మీ 22 కుల సామాజిక వర్గాల్లో ఉన్న దాతల సహకారం తీసుకోవాలని, అదేవిధంగా సరిహద్దుల వెంబడి మొక్కలను నాటి పెంచాలని సూచించడం జరిగింది ఇందుకు పరిరక్షణ కమిటీ నాయకులు కూడా అంగీకరించడం జరిగింది.

# ఏకలవ్య స్కూల్ పరిశీలించిన ఎంపి పుట్టా మహేష్



ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది

బుట్టాయిగూడెం మండలం విప్పలపాడు గ్రామంలోని ఏకలవ్య స్కూల్ విజిట్ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ , పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఉద్దేశం పోలవరం నియోజకవర్గంలో మరో ఏకలవ్య స్కూల్ మరియు కళాశాల నిర్మించాలని పుట్టా మహేష్ కుమార్ తెలియజేయడం జరిగింది. స్కూలు సిబ్బందితో మరియు విద్యార్థి విద్యార్థినులతో ముఖాముఖిగా సంభాషించి వారి యొక్క పరిస్తుతలను, అవసరాలను తెలుసుకోవడం జరిగింది. ప్రతి సమస్యను వీలైనంత త్వరగా తీరుస్తానని ఎంపీ మరియు పోలవరం శాసనసభ్యులు వారు హామీ ఇవ్వడం జరిగింది. పోలవరం నియోజకవర్గంలోని గిరిజన ప్రాంత విద్యార్థులకు ఏకలవ్య స్కూల్ ఒక వరం లాంటిదని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.. మరో ఏకలవ్య స్కూల్ నిర్మించడానికి కృషి చేసిన పుట్టా మహేష్ కుమార్ యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.అనంతరం ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు బుట్టాయిగూడెం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు, అదనపు గదులను నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గంలోని అధికారులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు పాల్గొన్నారు.

# పెద్ద దోర్నాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం





పెద్ద దోర్నాల నీలగిరి వార్త, అక్టోబర్24.

మండల కేంద్రమైన పెద్దదోర్నాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శాంతి రామ్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారము కంటి వైద్య శిబిరం జరిగింది ఈ శిబిరానికి 80 మంది పాల్గొన్నారు. వీరికి కంటి పరీక్షలు,అన్ని పరీక్షలు నిర్వహించి, 30 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడమైనది. 30 మందిని కంటి ఆపరేషన్ చేయుటకు శాంతిరాం ఐ హాస్పిటల్ ఉచిత ఏర్పాటుచేసి ఆ బస్సులో తీసుకు వెళ్లారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో వైద్యాధికారులు,డాక్టర్ఆది,డాక్టర్ దేవకుమార్ పాల్గొనిఅందరికీ పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ, ఎక్సరే, నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం టిడిపి కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి,, బట్టు సుధాకర్ రెడ్డి,షేక్.మంజు, హెచ్.ఎం. నారాయణరెడ్డి,టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల భరత్ ఆధ్వర్యంలో ఈ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించి బిజెపిలో ప్రతి ఒక్కరు చేరాలని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచారని ఆయన తెలిపారు. ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ డంకా మోగించాలని దానికోసం ప్రతీ కార్యకర్త సైనికుల పనిచేసే పార్టీని గెలిపించుకోవాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రాజు, రవీందర్, రజినీకాంత్ పాల్గొన్నారు.

# ‘క్రంచీ ట్రీట్’ లాంటి న్యాచురల్ ప్రొడక్ట్ అవసరం ఎంతైనా ఉంది

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ

నీలగిరివార్త

గ్రీన్ క్యూరీస్ కంపెనీ కొత్తగా ప్రవేశపెట్టిన పోషక ఆహార ఉత్పత్తి “క్రంచీ ట్రీట్” ప్రొడక్ట్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, కొత్త ఉత్పత్తిని “క్రంచీ ట్రీట్” ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్యూరీస్ ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, సోషల్ మీడియా ప్రభావవంతులు, ఇతర ప్రొఫెషనల్స్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రొడక్ట్ లాంచ్ అనంతరం అరికేపూడి గాంధీ మాట్లాడుతూ క్రంచీ ట్రీట్ ప్రొడక్ట్ లాంచ్ చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇంతకు ముందు గ్రీన్ క్యూరీస్ వారి పెయిన రిలీవింగ్ జెల్ గో పెయిన్ ని లాంచ్ చేశానని , అది ఈ రోజు మార్కెట్లో బ్రహ్మాండంగా విస్తరించిందని అన్నారు. క్రంచీ ట్రీట్ వంటి పోషకాహార ఉత్పత్తులు నేటి సమాజంలో ఎంతో అవసరమని, ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ తీసుకోవడం, వారి రోజువారీ ఆహారపు అలవాట్లలో మార్పులు చేయడం అనివార్యమైందన్నారు. ఈ కొత్త ఉత్పత్తిలో ఉన్న ప్రోటీన్లు, విటమిన్లు, మరియు మినరల్స్ ప్రతి వయసు వారికి బలం ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందిస్తాయని తెలిపారు. నిపుణుల నైపుణ్యంతో ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల్లో, కాలుష్య పరిస్థితుల్లో, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఆరోగ్యం కోసం క్రంచీ ట్రీట్ లాంటి న్యాచురల్ ప్రొడక్ట్ అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మార్కెట్ లో కల్తీ నూనెలు, కల్తీ ఫుడ్ తో రకరకాల వ్యాదులు వ్యాపిస్తున్నాయని ప్రజానీకం ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రోటీన్ ఫుడ్ తినడం అనేది పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు అలవాటు చేయవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. గ్రీన్



క్యూరీస్ కంపెనీ వారు ప్రజల ఆరోగ్య దృశ్య ఆలోచించి క్రంచీ ట్రీట్ లాంటి మంచి ప్రొడక్ట్ ని ఉత్పత్తి చేశారని కొనియాడారు. అది తన చేతుల మీద లాంచ్ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, ఈ రకమైన ఉత్పత్తులు వ్యాపారరంగంలో కొత్త అవకాశాలను సృష్టించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను మెరుగు పరుస్తాయని గాంధీ తెలియజేశారు. స్థానికంగా తయారైన ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇలాంటి కొత్త కంపెనీలు సమాజంలో చాలా మంచి మార్పు తీసుకురాగలవు అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కంపెనీ డైరెక్టర్ శ్రీధర్ యాలాల మాట్లాడుతూ, “క్రంచీ ట్రీట్” ప్రొడక్ట్ ప్రత్యేకంగా ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు అందించేందుకు రూపొందించబడిందని వివరించారు. ఇది హెల్తీ న్యూట్రీషన్ స్నాక్ అని, రెడీ టు ఈట్ ప్రొడక్ట్ అని తెలియజేశారు. ఇది న్యాచురల్ ప్రొడక్ట్ అని అంటే పూర్వకాల పద్దతిలో ఇది ఎలాంటి ఆయిల్ ఉపయోగించకుండా డ్రై హీట్ బేక్ చేయబడిందని తెలిపారు. గ్రీన్ క్యూరీస్



బృందం చేసిన పరిశోధనతో మరియు నాణ్యత ప్రమాణాలతో రూపొందించిన ఈ క్రంచీ ట్రీట్ లో ప్రోటీన్లు, మినరల్స్, విటమిన్లు వంటి 10కి పైగా పోషక పదార్థాలు ఉన్నాయని తెలిపారు. క్రంచీ ట్రీట్ లో ప్రోటీన్ ఎక్కువగా ఉండి, కార్బ్స్ తక్కు వగా, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది మన ఆరోగ్యకరమైన జీవన శైలికి సరిగ్గా సరిపోతుందన్నారు. సమతుల ఆహారానికి అనుకూలంగా ఉండే ఈ స్నాక్, విటమిన్స్ మరియు మినరల్స్ తో నిండిపోయి, మనందరికీ ప్రతి రోజు పూర్తి శక్తిని అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ తో పాటు, గ్రీన్ క్యూరీస్ ఎండి పీవీ రమణ, డైరెక్టర్ శ్రీధర్ యాలాల, మార్కెటింగ్ హెడ్స్ ప్రకాష్, వినయ్ గుప్తా, శంకర్ బాబు, ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక, రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. అందరూ ఈ కొత్త ఉత్పత్తి తమ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లలో పెద్దగా మార్పు తీసుకువస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ లాంచ్ కార్యక్రమం నేటి పోషకాహార అవసరాలకు సరైన సమాధానం కలిగించే ఉత్పత్తిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

# పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి

## ప్రముఖ పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి





బ్యూరో చీఫ్ నీలగిరివార్త

పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే మనకు మనుగడ ఉంటుందని ప్రముఖ పర్యావరణవేత్త కే. పురుషోత్తం రెడ్డి అన్నారు . డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, తెలంగాణ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా వ్యాయామ ఉపాధ్యాయులకు ఇచ్చే రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్ మరియు మహబూబాబాద్ జిల్లాల నుండి దాదాపు 80 మంది ఫిజికల్ డైరెక్టర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు హాజరయ్యారు. రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ కెఎస్. జవహర్ రెడ్డి, గౌరవ అతిథిగా ప్రముఖ పర్యావరణవేత్త కే. పురుషోత్తం రెడ్డి, అతిథులుగా మాధవరెడ్డి, వందేమాతరం కన్వీనర్ టీ. రవీందర్రావు, ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా గౌరవ అతిధి కె. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు ఎలా మొదలయ్యాయో వివరించి, పిల్లల్ని విద్యార్థి దశ నుండే ఈ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల వైపు అడుగులు వేసే విధంగా వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథి కెఎస్. జవహర్‌రెడ్డి,మాట్లాడుతూ నీటి వనరులను ఎప్పటికప్పుడు క్షాడుకోవాలని, భవిష్యత్తులో నీటి ఎద్దడి రాకుండా ఇప్పటినుండే చర్యలు తీసుకోవాలని సూచించారు.

మాధవరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా వ్యాయామ ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజుల్లో యువత చిన్న చిన్న పనులకు కూడా నడవడం లేదని, శారీరకంగా వ్యాయామాలు చేయట్లేదని, ఉదాహరణకు ఒకటి రెండు అంతస్తులకు కూడా లిఫ్ట్ వాడుతున్నారని, ఇది ఇలాగే కొనసాగితే మనుషుల ఆయుష గణనీయంగా తగ్గుతుందని హెచ్చరించారు. విద్యార్థుల్లో ఇలాంటి అలవాట్లు ఉంటే వెంటనే మాన్పించాలని, శారీరక శ్రమకు వారిని ప్రోత్సహించాలని వ్యాయామ ఉపాధ్యాయులందరినీ కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి మరియు లీలా లక్ష్మారెడ్డి, సిజిఆర్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి, సిజిఆర్ సంస్థ నుండి అనుదీప్, నగేష్, శంకరయ్య, లక్ష్మీ ప్రసన్న, హరిత పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను గుర్తించండి

## కొత్తగా ఒక్క అక్రమ నిర్మాణం జరిగినా సహించేది లేదు

## మున్సిపల్ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 24:

నగరపాలక సంస్థ పరిధిలో అధికారులు విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. గురువారం ఖమ్మం నగరపాలక సంస్థలో నగరపాలక సంస్థ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, డ్రైయిన్ల మరమ్మత్తు పనుల గుర్తింపు, పారిశుధ్య కార్మికుల హాజరు, అక్రమ నిర్మాణాల సర్వే, వాణిజ్య భవనాల పన్ను అసెస్మెంట్, పన్ను వసూలు వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ సమీక్షిస్తూ నగరంలో డివిజన్ వారీగా కేటాయించిన పారిశుధ్య సిబ్బంది, ఎక్కువగా పారిశుధ్య ఇబ్బందులు వచ్చే డివిజన్, చెత్త తరలింపు చర్యలు మొదలగు వివరాలను తెలుసుకున్నారు. నగరంలో చాలా వరకు పారిశుధ్య సిబ్బంది లెక్కలు తప్పుగా నమోదవుతున్నాయని, క్షేత్ర స్థాయిలో పద్ధతి మార్చుకోని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి డివిజన్ కు కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయి తనిఖీ సమయంలో తప్పనిసరిగా ఉండాలని, వారి హాజరు 95 శాతం పైగా ఉండాలని కలెక్టర్ అన్నారు. పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్ధతిలో చేయాలని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించాలని, పారిశుధ్య ప్రణాళిక పకడ్బందీగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటికి చెత్త బండి ఎప్పుడు వస్తుంది అనే షెడ్యూల్ తయారు చేయాలని, పారిశుధ్య సమస్యల కోసం సంప్రదించేందుకు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ తో ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు సానుకూలంగా, మర్యాదతో స్పందించే విధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. డివిజన్ లో ఎటువంటి చెత్త వస్తుంది గమనించి నెల రోజులలో పారిశుధ్య ప్రొఫైల్ ప్రతి డివిజన్ కు తయారు చేయాలని అన్నారు. నగరం నగరపాలక సంస్థ పరిధిలో జ్యూస్ షాపులు, హెూటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయి, అక్కడి నుంచి ఎటువంటి చెత్త వస్తుంది, రోడ్డుపైన ఆ చెత్త పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను, హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేయాలని, ప్రతి నెలా కార్పొరేషన్ పరిధిలో 20 హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించి, ప్రజల్లో అవగాహన తేవాలని, నిబంధనల మేరకు ప్లాస్టిక్ బ్యాన్ అమలు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని అన్నారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందించాలని, వారి హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది, ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తే పారిశుధ్య నిర్వహణ మెరుగవు తుందని అన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై కలెక్టర్ సమీక్షిస్తూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాల సర్వే చేపట్టాలని, పునాదుల దశ, స్లాబ్ దశ, నిర్మాణం పూర్తయిన అక్రమ నిర్మాణాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, అక్కడ అక్రమ నిర్మాణాలు తొలగించినట్లు డిస్ప్లే చేయాలని కలెక్టర్ సూచించారు. నగర కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న బిల్డర్లు, కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ చేయాలని, ప్రభుత్వ నిర్మాణ పనులకు సంబంధించి ఎటువంటి కేటాయింపులు చేయవద్దని అన్నారు. రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, ముందుగా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నగర వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీ, హెూర్డింగ్ బోర్డుల ముద్రణ వ్యాపారులకు కార్పొరేషన్ అనుమతి లేకుండా ఎక్కడ బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ప్రదర్శించడానికి వీలులేదని స్పష్టమైన ఆదేశాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగం మానవత్వంతో పని చేయాలని, ఎక్కడ నోటీసులు



ఇవ్వకుండా ఎటువంటి కూల్చివేతలకు పాల్పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల గుర్తింపు విషయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని అన్నారు. అక్రమ భారీ నిర్మాణాలు నిర్మించే సమయంలో ఆపకుండా ఏం చేస్తున్నారని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ పరిధిలో మరో అక్రమ కట్టడం జరిగితే సిబ్బంది పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని, ఎటువంటి ఒత్తిడులకు లొంగవద్దని అన్నారు. రెవెన్యూ వసూళ్లపై కలెక్టర్ సమీక్షిస్తూ అక్రమ హెూర్డింగులు, ఫ్లెక్సీలపై భారీగా ఫైన్ విధించాలని కలెక్టర్ తెలిపారు. కార్పోరేషన్ పరిధిలో వసూళు చేస్తున్న ఆస్తి పన్ను విలువ అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరా బిల్లులను ఎప్పటికప్పుడు వసూలు చేయాలని, త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేయకపోతే తీసుకునే చర్యలను వివరించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, మునిసిపల్ ఇఇ క్రిష్ణలాల్, ఏ.సి.పి. వసుంధర, పర్యవేక్షకులు విజయానంద్, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, సి సెక్షన్ పర్యవేక్షకులు కె. శ్రీనివాస రావు, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఇంజినీరింగ్, అకౌంట్స్, మెప్మా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## డా. బి.ఆర్.అంబేద్కర్ కాలనీలో వాళ్లు బాగు చేయించిన గ్రామ కార్యదర్శి: నవీన్ కుమార్

### నీలగిరి వార్తకు స్పందన





నీలగిరి దినపత్రిక జిన్నారం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ మాదారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలనీలో వాళ్లు బాగు చేయించండి మాకు త్రాగడానికి నిలువండి అనే శీర్షిక నా ఈనెల 14వ తారీకు ప్రచురించబడింది. ఈ వార్త పైన స్పందించిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాలు బాగు చేయించి కాలనీ వాసులకు త్రాగునీరు ఇప్పించిన గ్రామ కార్యదర్శి:యం. నవీన్ కుమార్ గారికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పిడమర్తి ఇంద్రబాబుకు ఘన సన్మానం

### డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం



నీలగిరి వార్త, హుజూర్ నగర్

డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ,సూర్యాపేట జిల్లా పంచాయతీ సెక్రటరీ ఫోరమ్ నూతన అధ్యక్షుడు పిడమర్తి ఇంద్రబాబు కు ఘనంగా సన్మానం చేశారు. తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరం అనుబంధం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడుగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పిడమర్తి ఇంద్రబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ టోన్ హాల్ లో గురువారం డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తన మిత్ర బృందంతో కలిసి ఇంద్రబాబు కు శాలువాతో,పూల బొకేతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడు జిల్లా అధ్యక్షుడు గా ఎన్నికవ్వడం తమకు చాలా ఆనందంగా ఉందని,ఇంద్రబాబు మంచి మనసు, మృదు స్వభావని, తోటి వారు ఆపదలో ఉంటే ఆదుకునే వ్యక్తని,సేవా గుణం కలవాడని, ఇంద్రబాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మన స్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బుల్లెద్దు అరుణ్,పాశం నరసింహారావు,ఇట్టిమల్ల వినోద్,కామల్ల రాజా,నూక తొట్టి ప్రమోద్, తాళ్ల ప్రసాద్,లచ్చిమల్ల హరీష్,ఉండేటి కిషోర్,కోల్లపూడి ఇస్సాక్, చుట్టగొల్ల నాగేందర్,శ్రీధర్,శ్రీనివాస్,విజయ్ సారధి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి




గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 24:
ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం గట్టుపల్ మండల కేంద్రంలోని మహాసభ ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణ ఎండి రబ్బాని ఆవిష్కరిం చారు. సిపిఎం మండల మహాసభ చాపల మారయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందుప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజా సమస్యల పరిష్కారానికి మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలు పరచడంలో జాప్యం చేస్తున్నదని అన్నారు. ఫార్మా కంపెనీ రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. దేశంలోని మతోన్మాదం పెరిగిపోతుందని, ప్రజాస్వామ్యం కు పెను ప్రమాదమని, రాజ్యాంగ పరిరక్షణ కోసం నేటి యువత ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారని, దేశంలో ప్రధాని మోడీ ఎన్నికలపై తెచ్చిన నూతన విధానం నూతన జమిలివిధానం ఒకే దేశం ఒకే ఎన్నికల పేరుతో మోడీ ప్రభుత్వం చేస్తున్న జమిలి విధానానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్న చర్లగూడెం, కిషరాంపల్లి రిజర్వాయర్లకు అధిక నిధులు కేటాయించి డిపిఆర్ ఆమోదం తెలిపి పర్యావరణం పరిమిషన్లు తీసుకోవాలని,ఈ ప్రాంతంలో లక్ష ఎకరాలకు సాగులోకి వస్తే అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మండల కార్యదర్శి లు కర్నాటి మల్లేశం, ఏర్పుల యాదయ్య, జేరిపోతుల ధనుంజయ, బొట్ట శివకుమార్, కర్నాటి సుధాకర్, గొడ్డలి శ్రీను, అచ్చిని శ్రీనివాస్ , శ్రీశైలం గోపాల్ రెడ్డి, ఖమ్మం రాములు, పెదగాని నరసింహ, టేకుమేట్ల కృష్ణ, కక్కనూరి నగేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు లింగస్వామి బుచ్చిరెడ్డి, సాయిలు, యాదయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లంబోదర కల్చరల్ అకాడమి, శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల ఆధ్వర్యంలో భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు పురస్కారాలు

**భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించు వ్యక్తులకు అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించిన మెదక్ ఎం.పీ రఘునందన్ రావు**

**అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేయాలన ఆహ్వానించిన నాట్య విజ్ఞాన్ డా.కళఅశోక్ నక్క నాట్య మయూరి కే. భవాని**





నీలగిరి దినపత్రిక/ జిన్నారం

సంగారెడ్డి జిల్లా పటన్ రువు పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం బీరంగూడ గుట్ట ఆలయం వద్ద తేది:27-10-2024 రోజున వరల్డ్ కూచిపూడి దే పురస్కరించుకుని భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 108 మంది కళాకారులచే కూచిపూడి బృంద నాట్య ప్రదర్శన నిర్వహిస్తున్నామని మేము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. మెదక్ ఎం.పీ రఘునందన్ రావు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ లంబోదర కల్చరల్ సంస్థ ద్వారా భారత్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ గోల్డ్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఇంతటి ప్రతిష్టాత్మకంగా లంబోదర కల్చరల్ సంస్థ ప్రతినిధులను అభినందిస్తూ, నేటి సమాజంలో భారతీయ సంస్కృతిని భారతీయ కళలను ప్రోత్సహించే విధంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి గొప్ప కార్యక్రమానికి సంతోషం వ్యక్తం చేస్తూ మీరు నిర్వహించేటువంటి కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాట్య విజ్ఞాన్ డా,,కళా అశోక్ నక్క అంతర్జాతీయ కళాకారులు శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల నాట్య మయూరి కే. భవాని, సంస్థ సభ్యులు రవికుమార్, అతిథులు ఆనంద్ కృష్ణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీకి గురవుతున్న మున్సిపల్ కార్మికులు....

- చాలీ చాలని వేతనాలతో మున్సిపల్ కార్మికుల బతుకులు
- కాంట్రాక్ట్ కార్మికలను పర్మనెంట్ చేయాలి
- రేపు ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి



జహీరాబాద్ నీలగిరి వార్త 24:
జహీరాబాద్ మున్సిపల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, జీతాలు పెంచాలని, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. (నేడు) ఈనెల 25 చలో హైదరబాద్ సి డి ఎం ఎ ఆఫీస్ జయప్రదం చేయాలని అన్నారు. గురువారం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ మున్సిపల్ లో కాంట్రాక్ట్ కార్మికులుగా అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంతో కార్మికులు పనిచేస్తున్న వీరి శ్రమను ప్రభుత్వాలు గుర్తించకపోగ, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మునిసిపల్ కార్మికులకు అన్యాయం చేయడం జరుగుతుందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండో పి ఆర్ సి లో కనీస వేతనం 26,000 వేల రూపాయలతో పాటు కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలే మునిసిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు డి ఏ అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. ఈసమస్యల పరిష్కారం కోసం 25న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా హాజరు కావాలని కోరారు. దీంతో పాటు ఛలో హైదరాబాద్ సంభందించిన అనుమతికోసం కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యశోదమ్మ, సంజీవ్, మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే





జహీరాబాద్ నీలగిరి వార్త 24:
జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జహీరాబాద్ పట్టణానికి చెందిన దాదాపు 9 మంది లబ్ధిదారులకు గాను ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2 లక్షల 74 వేల రూపాయల విలువ కలిగిన చెక్కులను స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు లబ్దిదారులకు అందించారు. గురువారం చెక్కులు అందుకొన్న వారిలో 1.గడి వీధికి చెందిన అడివయ్యా 27 వేల రూపాయలు 2. అలిపూర్ వీధికి చెందిన సాం ప్రజ్వల్ 12 వేల 5 వందల రూపాయలు 3.రామ్ నగర్ వీధికి చెందిన తుకారాం 48 వేల రూపాయలు 4.ఫ్రెండ్స్ కాలనీ కి చెందిన రజియా బేగం 20 వేల రూపాయలు 5.చిన్న హైదరాబాద్ కి చెందిన తుక్కమ్మ 33 వేల రూపాయలు 6.ఆనంద్ నగర్ కి చెందిన సాయి తేజ గౌడ్ 54 వేల రూపాయలు 7.బస్వవేశ్వర్ వీధికి చెందిన జమీల్ 13 వేల 5 వందల రూపాయలు 8.హామలి కాలనీ కి చెందిన వంశీ కృష్ణ 33 వేల రూపాయలు 9.గాంధీ నగర్ కి చెందిన అరిఫా బేగం 33 వేల రూపాయలు యున్నారు. చెక్కులు అందుకొన్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావు కు, స్థానిక బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మహిళా నాయకురాలు పద్మజ, సత్యం ముదిరాజ్, వార్డ్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ తిరుపతి సర్వీసు వేళల్లో పలు మార్పులు

### - డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ జహీరాబాద్ డిపో మేనేజర్



జహీరాబాద్ నీలగిరి వార్త 24:
జహీరాబాద్ డిపో నుండి వయా హైదరాబాద్, కర్నూల్ మీదుగా తిరుపతికి నడపబడుచున్న సూపర్ లగ్జరీ బస్సు వేళల్లో పలు మార్పులు చేయబడినవని డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సాయంత్రం 6:00 గంటలకు బయలుదేరి ఉదయం 08:00 గం లకు చేరుకుని తిరిగి రాత్రి 08:50 గం.లకు తిరుపతి నుండి బయలుదేరి ఉదయం 10:30 గం లకు జహీరాబాద్ చేరుకునే బసు సర్వీసు ఇకపై తేది:26.10.24 నుండి మధ్యాహ్నం 01:15 నిమిషాలకు జహీరాబాద్ నుండి బయలుదేరి తిరుపతికి ఉదయం 03:30 నిమిషాల కు చేరుకొని, మరలా తిరుపతి నుండి ఉదయం 09:00 గం.లకు బయలుదేరి జహీరాబాద్ కు రాత్రి 10:45 ని లకు చేరుకోవడం జరుగుతుంది తెలిపారు. కావున తిరుపతికి వెళ్లే ప్రయాణికులు ఈ సమయ వేళలను గమనించి ఇం ద్వారా గాని, జహీరాబాద్ బస్టాండ్ లో గల రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ నందు గాని సంప్రదించి మీ యొక్క ముందస్తు రిజర్వేషన్ టికెట్లు బుక్ చేసుకోవాలని డోపో మేనేజర్ తెలిపారు.

## ల్యాండ్ విషయంలో పోలీసులను అడ్డం పెట్టుకొని ఇబ్బంది.. గుడిమెట్ల రాకేష్ రెడ్డి




మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

ల్యాండ్ విషయంలో పోలీసులను అడ్డం పెట్టుకొని మా భూములు కబ్జా చేశారని గుడిమెట్ల రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మౌలాలిలోని తిరుమల నగర్ లో ఉండే మా 19 ఎకరాలను గుండాలను పోలీసులను అడ్డం పెట్టుకొని మాభూమిని కబ్జా చేశారని తెలిపారు. 1977లో ఈ ల్యాండ్ ను మేము రిజిస్ట్రేషన్ చేసుకున్నమని, పహాని కూడా మా పేరు మీద ఉందని అన్నారు. ఇందులో తోటను పెంచం, డైరీ నడిపించడం, క్వారీ బిజినెస్ చేశాం అని అన్నారు. మా ల్యాండ్ లోకి పోకుండా రేకులను అడ్డం పెట్టారని అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ ల్యాండ్ మేము పర్మిషన్ తీసుకుని షెడ్లు కూడా వేసుకున్నామని తెలిపారు. మున్సిపల్ కి అన్ని రకాలుగా టాక్సు కడుతున్నామని అన్నారు. ఇప్పుడు ఇందులో కొంతమంది బడా నాయకులు ల్యాండ్ విషయంలో ఇన్వాల్వ్మెంట్ అయ్యి మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2010లో మా పొజిషన్ డిస్టర్బ్ చేయాలని రెవెన్యూ వారు ప్రయత్నించారు. అయితే హైకోర్టు స్టేటస్కో ఆర్డర్ ఇచ్చి వాళ్లను డిస్టర్బ్ చేయొద్దని వక్ బోర్డు కు, ఆర్డీవోకు, ఎమ్మార్వోకు నోటీసులు జారీ చేశారు. ఇప్పుడు యూసుఫ్ బేగం కొడుకులు ఈ 300 ఎకరాలు భూమి మాదేనని బడా నాయకులను అడ్డం పెట్టుకొని వేధిస్తున్నారని అన్నారు. ఈ భూమిపై తగు చర్యలు తీసుకొని మా భూమి మాకు ఇప్పించాలని మీడియా సమక్షంలో వేడుకున్నారు..

## వైద్యం కోసం వచ్చిన బీదవారికి అన్నదానం చేస్తున్న నంగనూరి రాజేందర్ గుప్తా

నీలగిరి వార్త



కరీంనగర్ పట్టణంలో చుట్టు ముట్టు ప్రాంతాల నుండి వైద్యం కోసం వచ్చిన నిరుపేదలకు, బీద వైశ్యులకు ప్రతిరోజు అన్నదానం అందిస్తున్న కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నంగునూరు రాజేందర్ గుప్తా. ఈ సందర్భంగా నంగనూరు రాజేందరు గుప్త మాట్లాడుతూ కరీంనగర్ కి వైద్యం కోసం వచ్చిన పేదలు ఏ సహాయము అడిగిన తనవంతు సహాయం చేస్తానని తెలియజేయడం జరిగింది.

## డిడియస్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం...

- ఆరోపణలను తీవ్రంగా ఖండించిన డిడియస్ మహిళా సంఘం సభ్యులు
- ప్రెస్ మీట్ కు హాజరైన ప్రొ. బి.పి. సంజయ్, డిడియస్ అధ్యక్షులు



జహీరాబాద్ నీలగిరి వార్త 24:
గత రెండు రోజులుగా ఓ దిన పత్రిక యందు డిడియస్ పైన పలు ఆరోపణలు చేస్తూ పత్రిక యందు ప్రచురించడం జరిగిన విషయం అందరికి తెలిసిన విషయమే. దీనిలో భాగంగా సంగారెడ్డి జిల్లా డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ, పస్తాపూర్ యందు గురువారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. మీడియా సమావేశానికి హాజరైన ప్రొ.బి.పి. సంజయ్ అధ్యక్షులు, డిడియస్. మీడియా మిత్రులతో మాట్లాడుతూ డిడియస్ 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పని చేస్తూ, రాష్ట్ర, దేశ విదేశాలల్లో డిడియస్ చేస్తున పనులకు పేరు వచ్చిందని తెలిపారు. డిడియస్ కొన్ని సంస్థల నిధుల ద్వారా పని చేస్తుంది, ముఖ్యంగా వ్యవసాయం గురించి, మహిళా సాధికరత కోసం చాలా ఏండ్లుగా పని చేస్తూ వుందని అన్నారు. ఇప్పుడు వచ్చిన ఆరోపణలు చూస్తే ఒకటి అకౌంట్స్ గురించి, ఒక సంస్థకి ప్రతి సంవత్సరం తప్పని సరిగా వార్షిక లెక్కలు చేయాల్సి ఉంటుందని, మేము తప్పకుండా ప్రతి సంవత్సరం అది చేస్తునే ఉన్నామని తెలిపారు. ఆ రికార్డులన్నింటిని డిడియస్ కు సంబందించిన వెబ్ సైట్లో పెట్టడం జరిగిందని, దానిన్ని ఎవరైన ఎప్పుడైన చూడవచ్చని పేర్కొన్నారు. మేము ప్రతిదీ పారదర్శకంగానే చేస్తున్నామని దానిని మా సైట్ వివరాలు %షషష.ఎంఅఅఎఖు.శీతీస్త్ర% లో చూడవచ్చని తెలిపారు. సంఘం మెంబర్ల యొక్క జమలు డిడియస్ వాళ్ళు వాడుకున్నారు. భూముల అమ్మినారు అనే ఆరోపణ గురించి ప్రస్తావిస్తూ డిడియస్ కు ఉన్న భూముల వివరాలు అన్ని రెవెన్యూ వారి యందు, డిడియస్ యందు అన్ని రికార్డులు ఉన్నాయని, అదే విధంగా నిమ్జ్ కింద తీసుకున్న ఒక భూమికి డిడియస్ కి నష్ట పరిహారం రావడం జరిగిందన్నారు. ఇప్పుడు కొత్తగా నిమ్జ్ కి తీసుకుబోయే రెండు గ్రామాల భూములకు సంబందించి నిమ్జ్ ఆఫీస్ వారు డిడియస్ కి ఒక అంగీకారం అడిగినారు, అది డిడియస్ ఇవ్వడం జరిగింది. ఈ రెండు గ్రామాల గురించి నిమ్జ్ వారి నుండి ఏలాంటి నిర్ణయం రాలేదని తెలిపారు. సంఘం జమలు డిడియస్ దగ్గర చాల ఉన్నాయి అని వచ్చిన ఆరోపణకు బదులిస్తు డిడియస్ దగ్గర ఉన్న గ్రామాలల్లో బందైన గ్రామాల సభ్యులు వారిలో అప్పులు లేనివారు 825 మందికి వారి జమల తాలుకు రూ.5,24,000/- ఉన్నాయి, ఈ పైసలు మెంబర్లకు తిరిగి వాపస్ ఇవ్వడానికి డిడియస్ కు ఏలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. అదే విధంగా 48 గ్రామాల మెంబర్ల నుండి డిడియెస్ కు రావాల్సిన అప్పులు రూ.24,19,375/-లు వున్నాయని తెలిపారు. డి.డి.యస్.కు సంబందించిన 29 యఫ్.డి. ఆర్ మొత్తం రూ.45,56,000/- లు బ్యాంక్ యందు ఉన్నాయి, ప్రతి సంవత్సరం రీనివల్ చేయడం జరుగుతుంది. కొన్ని ఊర్లకు సంబందించిన 17 యఫ్.డి. యెస్. లు రీనివల్ చేయాడానికి ఆన్లైన్లో సమస్యలు ఉన్నాయి అని బ్యాంక్ చెప్పినారని, అవి రీనివల్ కాలేదు. వాటికి సంబందించిన యఫ్.డి. ఆర్ కాపీలు డిడియస్ యందు ఉన్నాయని తెలిపారు.

డిడియస్ బాల్వాడి భూములు 10 గ్రామాల్లో 43 ఎకరాల వరకు ఉన్నాయి. అవి కాంబాలపల్లి, బసంత్పూర్, కలిమేల, మామిడ్గి, పొట్పల్లి, రేజింతల్, మెట్లకుంట, ఏడాకులపల్లి, ఖాసీంపూర్, కృష్ణాపూర్. అదే విధంగా డిడియెస్ కు సంబందించిన ఇతర ఆస్తులు అలానే ఉన్నాయి, ఏవి కూడా సతీష్ మరణాంతరం ఏలాంటి అమ్మకాలు చేయాలేదని తెలిపారు. ఈ సంవత్సరం అనగా 2024 - 2025కు 34 గ్రామాల్లో చిరుధాన్యాల వ్యవసాయం చేసే రైతులకు సహాయంగా రూ.85,40,000/-లు, 1220 మంది రైతులకు లాగోడికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. జగన్నాథ్ రెడ్డి 2009వ సంవత్సరంలో పలు కారణాల వల్ల డిడియస్ నుండి వెళ్ళీపోయినారని అదే విధంగా జయప్ప 2020వ సంవత్సరం వరకు డిడియస్ యందు పని చేసినారని పేర్కొన్నారు. జయప్ప సమక్షంలోనే బాల్వాడికి సంబందించి భూములు అమ్మడం జరిగింది. ఇప్పుడు డిడియస్ నుండి వెళ్ళిపోయి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. దీన్ని డిడియస్ మహిళా సంఘం సభ్యులు, సిబ్బంది వారి గురించి చాలా వివరంగా మాట్లాడం జరిగింది. డిడియస్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన గోపాల్ 1993లో డిడియస్కు రాజీనామ చేసి వెళ్ళిపోయి స్వంతంగా సి.ఇ.సి అనే సంస్థను స్థాపించి అందులో పని చేసినారు. డిడియస్ వ్యవస్థాపక సభ్యులు మరియు సెక్రటరీగా పని చేసిన పి.వి సతీష్ 2023 వరకు డిడియస్ లో ఉన్నారని, 2023వ సంవత్సరంలో వారు పరమపదించారని తెలిపారు. ఈ 30 సంవత్సరాల్లో డిడియస్ ఏమేమి కార్యక్రమాలు చేసింది, ఏమేమి నిధులు వచ్చినాయి అనే విషయాలు గోపాలికి తెలియదు, ఇప్పుడు పత్రికలో లేని పోని ఆరోపణలు చేస్తు డిడియస్ ను మూసివేయాలి అనే కుట్రతో బందైన సంఘం మెంబర్లను మరియు బందైన సిబ్బందిని వెంటపెట్టుకొని డిడియస్ కు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వీటిని డిడియస్ మహిళా సంఘం సభ్యులు తీవ్రంగా ఖడిస్తున్నారని, వీరిపైన తగిన చర్యలు తీసువాలని మీడియా ముఖంగా ప్రకటించారు. ఈ సమావేశంలో మహిళా సంఘం సభ్యులు అనుసూయమ్మ, పస్తాపూర్, నాగమ్మ, పస్తాపూర్, లక్ష్మమ్మ హుమ్నాపూర్, సూర్యకళ మెటలుంట, స్వరూపమ్మ ఏడాకులపల్లి, మొగులమ్మ పొట పల్లి, చంద్రమ్మ బిడకన్నె, సరెమ్మ మిరియంపూర్, పర్మన్గారి నర్సమ్మ మెట్లకుంట మరియు డిడియస్ సిబ్బంది కలిసి చాలా విషయాలపైన డిడియెస్ లో జరుగుతున్న పనుల గురించి వివరించారు.



## తెల్దేవరపల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు



చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా చందంపేట మండలంలోని తెల్దేవరపల్లి గ్రామంలో గురువారం ఇంటింటికీ తిరుగుతూ సభ్యత్వాలు చేపట్టడం జరిగిందని ఇన్చార్జి కేతావ త్ లాలూ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి లాలు నాయక్ గ్రామ నాయకులు బచనబోయిన వెంకట్, రాష్ట్ర నాయకులు నక్క వెంకటేష్, మండల అధ్యక్షుడు అంజి నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జింకల శ్రీశైలం, గుంటోజు వినోద చారి, జబ్బు వెంకటయ్య, శ్రీ రామదాసు అంజి, అన్నెపాక రవి, గుంటోజు శివ, కృష్ణ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు



చండూరు, గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి:

రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని పిఎ సిఎస్ చైర్మన్ డిసిసిబి జిల్లా డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న, ఆర్డీవో సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం చండూరు మండల రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో సన్న రకం, దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని చండూరు, అంగడిపేట, కొండాపురం, కస్తాల గ్రామాలలో, గట్టుప్పల మండలం తెరటుపల్లిలో కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ వడ్లలో తేమశాతం 17/ శాతం లోపు తగ్గేంతవరకు పొలాల వద్దనే ధాన్యాన్ని ఆరబెట్టి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోధాన్యాన్నిఅమ్ముకొని,ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ - %ూూ% కు 2302/- మరియు గ్రేడ్ - %దీ% కు 2300/- రూపాయలు సన్న రకం వడ్లకు గిట్టుబాటు ధర పొందాలని పండించిన రైతులకు ప్రోతహంగా 500/- రూపాయలు బొనస్ ఇస్తుందని తెలిపారు. అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.రాంరెడ్డి, తహసిల్దార్లు దశరథ, రాములు, ఏవో రేవతి, ఏ ఈ ఓ నాగరాజు సంఘ డైరెక్టర్లు గుండమల్ల శ్రీనివాస్, కట్ట భిక్షం,బోడ ఆంజనేయులు, మొగుదాల దశరథ,చింత శకుంతల,మిట్టపల్లి రాజు,దోలె నర్సాజీ,గిరి సత్తయ్య,అచ్చిన శ్రీనివాసులు,చెరుపల్లి ఆంజనేయులు, బాణవత్ ఘాసిరాం,దుబ్బాక రాములు, కాంగ్రెస్ నాయకులు దోటి వెంకటేష్ యాదవ్,అనంత చంద్రశేఖర్,కారింగు రాముర్తి,రైతులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతుకు పరిహారం చెల్లిస్తాం



నీలగిరి వార్త /అక్టోబర్ 24నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లో అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన పంట పొలాలని అధికారులతో కలసి సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి... రైతులతో కలసి నష్టపోయిన పంటలను పరిశీలించారు... జిల్లా కలెక్టర్ గారికి వీడియో కాల్ ద్వారా జరిగిన పంట నష్టాన్ని చూపించి నష్టపోయిన ప్రతీ రైతులు న్యాయం జరిగే విధంగా వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు... అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడకండి నష్టం జరిగిన ప్రతీ రైతుకి మేము అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాము .... రైతులు కష్టాల్లో ఉన్నారు అంటే ఎక్కడిదాకా నైనా వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని రైతులకు ధైర్యం ఇచ్చారు... అలాగే నష్టపోయిన ప్రతీ ఒక్క రైతు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేయాలని వారితో పాటు వచ్చిన అధికారులకు సూచించారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుతమ్మడ బోయిన అర్జున్, పుట్టాలకృపాయ, బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి 52 లక్షల రూపాయలు మంజూరు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముస్లిం సోదరులు



నీలగిరి వార్త, హుజూర్ నగర్

(టి యు ఎఫ్ ఐ డి సి) జీవో నెంబర్ 296/ఎమ్ సి హెచ్ ఎన్ ఆర్ 2023-2024 తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి 52 లక్షల రూపాయలు సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి,అంతర్గత రోడ్ల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా ముస్లిం నేతల పక్షాన టి.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎం ఏ హాజీ,అబ్దుల్ మజీద్ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. వారు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారానే గతంలో షాదీ ఖానా,మసీదుల అభివృద్ధి జరిగిందని అభివృద్ధికి ఆధ్యుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రే అని అన్నారు.త్వరలోనే శంకుస్థాపన పనులు మంత్రి ఉత్తమ్ ఆదేశాలతో జరుగుతాయని ఈ సందర్భంగా తెలిపారు.సహకరించిన మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి,వైస్ చైర్మన్ పాలక వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు వివిధ రంగాల ప్రముఖులతో ముఖాముఖిలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్






నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందేందుకు, తద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. గురువారం అయన సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్ కు ముందుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు తెలియజేశారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి సూర్యాపేట లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

సూర్యపేట జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శనలో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు . మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు .దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు. సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 96.91% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన చెప్పారు.

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తక్కువ వ్యవదిలోనే దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ,తలసరి ఆదాయంలో సైతం ముందున్న రాష్ట్రంగా ముందుకు వెళుతున్నదని ,ప్రత్యేకించి ఐటి, సాఫ్ట్ వేర్, ఫార్మా ,సైన్స్ రంగాలలో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని, వ్యవసాయంలో సైతం ముందుందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా 500 రూపాయల బోనస్‌ను సన్నధాన్యానికి ఇస్తున్నామని, దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఈ వానాకాలం 150 లక్షల మెట్ టన్నుల వరి ధాన్యం రాష్ట్రంలో పండించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా చేయాలని తమ లక్ష్యమని, రైతుల పండించిన ధాన్యం సేకరించేందుకు 20వేల కోట్ల రూపాయలను అడ్వాన్స్‌గా ఉంచడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలో నీటి పారుదల సౌకర్యం కింద ఆరు లక్షల 16 వేల ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతున్నదని, జిల్లాలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు రావాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. సూర్యాపేటకు సంస్కృతి, సంప్రదాయాల పరంగా, చరిత్రపరంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, మసీదులు, బౌద్ధ స్థలాలు, చర్చిలతోపాటు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం ,విద్య, వ్యవసాయం, ఉద్యానం, సంక్షేమం ,నీటిపారుదల, విద్యుత్, పౌర సరఫరాలు, తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.

వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్ తో పంచుకున్నారు. పేరిణి రాజ్ కుమార్ ,వాలీబాల్ ప్లేయర్ సుధాకర్ రెడ్డి, నేషనల్ కబడ్డీ ప్లేయర్ రవీందర్ రెడ్డి , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత మధుసూదన్ రావు, విద్యారంగంలో కృషి చేసిన వెంకటేశ్వర్లు ,కాటుకూరి చంద్రారెడ్డి, తూము శ్రీనివాసరావు, మీలా మహాదేవ్, ఉమారాణి పంచాయతీ కార్యదర్శి ,కొత్త భద్రయ్య చారి, షేక్ ముస్తఫా ,డాక్టర్ ఆనంద్, డాక్టర్ నందగోపాల్, అడ్వకేట్ శశిధర్, ప్రొగ్రెసివ్ ఫార్మర్ శేషు కుమార్, ఉత్తమ వ్యవసాయ జర్నలిస్టు ఎం గోపయ్య , కవి పెద్దిరెడ్డి గణేష్ ,థియేటర్ ఆర్టిస్టు వేముల వెంకటేశ్వర్లు, షీలా అవలీల, కవి, ఉపాధ్యాయుడు, రచయిత జి. వెంకటేశ్వర్లు, సిమెంటు ఇండస్ట్రీ డివిఎస్సార్ రాఘవరావు, వేముల నాగరాజు ,కెమికల్ ఇంజనీర్ రమేష్ బాబు, సాగర్ సిమెంట్ రమణమూర్తి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు దివ్య భవాని, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ,జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్ నగర్ మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చన ,సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు

ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శాలువా, జ్ఞాపికతో సన్మానించారు.

# పిఠాపురం బ్రాంచ్‌ని ఆలిండియాలో ఉత్తమ బ్రాంచ్‌గా తీర్చిదిద్దిన కృషివలుడు: రాము చౌహాన్

### లక్నో మిషన్ ఎంఎం 2024 రాము చౌహాన్‌కు ప్రశంసల జల్లులు

### అద్భుతంగా ప్రసంగించిన రాము చౌహాన్

### దేశస్థాయిలో తన పనితనాన్ని వెలుగెత్తి చాటిన దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్

### ఎల్ఐసి తనపై గురువు తన బాధ్యతను అప్పజెప్పింది

### పట్టుదల అంకితభావం కృషి ఉంటే విజయం బానిస అవుతుంది

### పిఠాపురం ద్వారా తన కెరీర్ ఎంతో నేర్చుకున్నా

### అనుభవ పాఠాలు జీవిత లక్ష్యానికి చేరువ చేస్తాయి

### లక్నో మిషన్%ఋూఋూ% 2024 తన జీవితాంతం గుర్తుంచుకుంటా

### సతీమణితో తనకు సంస్థ గుర్తింపు ఇచ్చింది

### లక్నోలో తనను అభినందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు







దేవరకొండ నీలగిరి వార్త

జీవిత బీమా సంస్థ ఆల్ ఇండియా స్థాయిలో నెంబర్ వన్ స్థానంలో తీసుకువచ్చి ఈనెల 24న లక్నోలో జరిగినమిషన్ %ఋూఋూ%-2024 కార్యక్రమంలో అద్భుతమైన ప్రసంగాన్ని అందించి సంస్థ అభివృద్ధి కోసం ప్రస్తుతం పనిచేస్తున్న బ్రాంచ్ని ముందుకు తీసుకెళ్లడం కోసం మరింత ఉత్సాహంతో పట్టుదలతో కృషితో తన వంతుగా ప్రయత్నం చేస్తానని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ పేర్కొన్నారు.

జీవిత బీమా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన లక్నోలో జరిగిన మిషన్ ఎఎఎ -2024 కార్యక్రమంలో దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ సతీసమేతంగా పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని వినిపించి అందరి మన్ననులతో పాటు శభాష్ అనిపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక బ్రాంచిని ఆల్ ఇండియా లెవెల్ లో మొదటి స్థానంలో ఉంచడం అంత ఆషామాసి కాని విషయం కానీ ఆచరణలో అద్భుతంగా పనిచేసే సక్సెస్ సాధించి తన సత్తాను నిరూపించిన మేనేజర్ ఎస్ రాము చౌహాన్

పిఠాపురం బ్రాంచ్ ద్వారా తనకు మరింత అనుభవం వచ్చింది

గతంలో నేను పనిచేసిన పిఠాపురం బ్రాంచ్ ని ఆలిండియాలో ఉత్తమ బ్రాంచ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేశానని దీనిలో భాగంగానే ఈరోజు నాకు ఇంతటి ఘన సన్మానం దక్కిందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులను మరువని రాము చౌహాన్

తన విజయం వెనక అందరి కృషి పట్టుదల ఉంది

తాను ఈ స్థాయికి రావటానికి కృషి చేసిన తన తల్లిదండ్రులు, పిఠాపురం ఎల్ఐసి బ్రాంచ్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సన్మానం జరిగినట్లేనని నేను భావిస్తున్నాను.

క్రమశిక్షణ పట్టుదల అంకితభావంతో పనిచేసే విజయాలు మనకు బానిస అవుతాయి.మున్ముందు కూడా ప్రస్తుతం తన పని చేస్తున్న దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ను వ్యాపార రంగంలో ఒక మంచి బ్రాంచిగా తీర్చిదిద్దేందుకు మరియు అక్కడ పనిచేస్తున్న ఏజెంట్ మిత్రులకు, డెవలప్మెంట్ ఆఫీసర్లకు, కార్యాలయ సిబ్బందికి దేశస్థాయిలో ఒక మంచి గుర్తింపు వచ్చే విధంగా శాయ శక్తుల కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తా తనపై గురువు తన బాధ్యత పెట్టినప్పటికీ స్వీకరిస్తా. నాకు దక్కిన ఈ గౌరవం నన్ను మరింత రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చిందని, నాపై ఉంచిన గురుతర బాధ్యతను నేను స్వీకరిస్తున్నానని ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు అందరూ శ్రీరాము చౌహాన్ జీవిత బీమా సంస్థ కోసము చేస్తున్న కృషిని ప్రశంసించారు.

ప్రతి మేనేజర్ ఒక రోల్ మోడల్ కావాలి

ఎల్ఐసి సంస్థలో పనిచేస్తున్న ఎంతోమంది సిబ్బందికి మీరు ఆదర్శప్రాయుడిగా నిలిచారని సభలో పలువులు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా దేవరకొండ బ్రాంచ్ ఉద్యోగులు ఏజెంట్లు డివోలు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తారు..



# ఖరీఫ్ ఆశలు ఆవిరి

- వరిని దెబ్బతీసిన ఈదురు గాలులు
- వరుస తుఫాన్ తో నీట మునిగిన పైర్లు
- కోత దశలో పంటకు నష్టం.. రైతాంగం కుదేలు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్ మాదిగ

నీలగిరి వార్త /అక్టోబర్ 24నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

ఆరుగాలం శ్రమించి ఎన్నో వ్యయ ప్రయసాలకోర్చి సాగు చేసిన వరి పంట కోత దశలో నేలమట్టమైంది. గంపెడంత ఆశతో ఉన్న రైతాంగాన్ని ప్రతికూల వాతావరణ పరిస్థితులు దెబ్బతీశాయి. గత 15 రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు చేతికంద వచ్చిన వరి పూర్తిగా రైతాంగం దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. సాగర్ ఆయకట్టులోని వేములపల్లి గ్రామంలో వందలాది ఎకరాల వరి పైరు నేలకు వాలి వ్యవసాయ క్షేత్రంలో నిలిచిన వరద నీటిలో పాచిపోతుంది. మరో వారం పది రోజుల్లో పంట చేతికి వచ్చే అవకాశం ఉండగా ఈ పరిస్థితి ఎదురుపడడంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో దిగుబడులు సైతం తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు 40 వేల పైగా పెట్టుబడి పెట్టి సాగు చేసిన సన్నాలు చేతికొచ్చే పరిస్థితి లేకపోవడంతో అప్పుల ఊబిలో రైతాంగం తూర్పు పోయే ప్రమాదం ఏర్పడింది. ఇదిలా ఉంటే కౌరు రైతుల పరిస్థితి మరి అద్వానంగా తయారైంది వ్యవసాయ కార్మికులు కౌలుకు తీసుకున్న భూమిలో సాగుచేసిన వరి పూర్తిగా దెబ్బతీయడంతో ఎటు పాలు పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లింపు విషయంలో ఎలాంటి స్పష్టమైన ప్రకటన జారీ చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు మరోవైపు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన జరిపి పంట నష్టాన్ని అంచనా వేయడంలో విఫలమవుతున్న నేపథ్యంలో రైతులు అధికారుల రాక కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికార ప్రజా ప్రతినిధులు సైతం పంట నష్టాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం వ్యవసాయ క్షేత్రాలు పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చందానగర్ కార్పొరేటర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

చందానగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఏకోనత్రింశ 29వ బ్రహ్మోత్సవ ఉత్సవాల్లో చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చందానగర్ డివిజన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యలతో ఉండాలని దేవుడిని ప్రార్ధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ నాయకులు రఘునాథ్ రెడ్డి దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమైన అధికారులతో సమావేశమైన పి ఏ సి చైర్మన్ గాంధీ




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన అన్ని విభాగల అధికారుల తో జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అడిషనల్ డీసీపీ జయరాం రెడ్డి , డీసీలు ముకుంద రెడ్డి , మోహన్ రెడ్డి , సురేష్ , సుల్తానా , జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ పోలీస్, ట్రాఫిక్, అర్బన్ బయో డైవర్సిటీ, విద్యుత్, స్ట్రీట్ లైట్స్ ఇతర విభాగం అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నిర్వహించారు.

## రాజన్న ఆలయ ప్రాంగణంలో కోతిపిల్లకు చికిత్స చేపించిన ఈఓ వినోద్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రాజన్న ఆలయ ప్రాంగణంలో కోతి పిల్ల ప్రమాదానికి గురి అయి నడవలేని స్థితిని గమనించిన ఈఓ వినోద్ రెడ్డి వెంటనే గోశాల లో విధులు నిర్వహిస్తున్న వెటర్నరీ డాక్టర్లను పిలిపించి చికిత్స చేపించి మూగ జీవాల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు.

## రాజన్న ఆలయ 30 రోజుల హుండీ ఆదాయం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర ఆలయంలో ఉండి లెక్కింపు చేయగా 1కోటి,46లక్షల,16 వేల,253 రూపాయలు. (1,46,16,253 ) బంగారం: 211 గ్రాముల 000 మిల్లి గ్రాములు వెండి: 009 కిలోల 900 గ్రాములు హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏఈఓలు పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు ఎస్పీఎఫ్ మరియు హెూమ్ గార్డులు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి వారు పాల్గొన్నారు.

## అస్సైన్మెంట్ భూముల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారము కుల్కచెర్ల మండలం అల్మాష్ ఖాన్ పెట్ గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పరిగి శాసన సభ్యులు రామ్ మోహన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్ గార్ల తో కలిసి రైతుల సమస్యలను అసైన్మెంట్ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా మీ దగ్గరకే మేము వస్తాము , మీ సమస్యలను పరిస్కరిస్తామన్నారు. అస్సైన్మెంట్ బూముల రైతులు ఎటువంటి తొందరపాటు పడకుండా తహసిల్దార్ మరియు ఆర్డిఓ కార్యాలయాల చుట్టూ తిరగరాదని ఆయన అన్నారు. అస్సింమేంట్ భూములకు సంబంధించి ప్రభుత్వం నుండి ఇచ్చే కాగితము మీ చేతిలో ఉంటె మీకు ఎటువంటి భయం లేకుండా ఆధారంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించే రైతు భీమా, రైతు భరోసా అన్ని పతకాలకు అర్హులు అవుతారని, మీ వారసత్వానికి మీ ఆస్థి చెందుతుందని అన్నారు. మీ సమస్యలను పరిష్కరించడానికి ఎవరెవరు, ఎన్ని టీం లను ఏర్పాటు చేయాలో ప్లాన్ చేస్తామన్నారు. అనంతరం చౌడాపూర్ మండలం లోని మక్తవెంకటాపూర్ , మంది పాల్ గ్రామాల్లో అసైన్మెంట్ భూముల పర్యవేక్షణ పరిష్కారం కొరకు రైతుల వద్దకు మేమే వచ్చి మీ భూమి సర్వే చేసి ఎంత భూమి మీ ఆధీనంలో ఉన్నది, అట్టి భూమిని ప్రభుత్వ రికార్డుల ప్రకారం సరి చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్. ఆర్డీవో వాస్తు. ఏడి సర్వే ల్యాండ్ రామిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు... పొంచి ఉన్న ప్రమాదాలు

**నవాబుపేట్ మండల పరిధిలో ఆయా గ్రామాలలో**

**కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు**

**మండల పరిధిలోని పలు గ్రామాలలో కంచలు**

**ఏర్పాటు చేయండి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లకు కంచె లేక నవాబుపేట్ మండల పరిధిలో ఆయా గ్రామాల పరిధిలో విద్యుత్ ఘాతానికి పశువులు బలైన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. నవాబుపేట్ మండల పరిధిలోని కేశేపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ ట్రాన్స్ పార్మర్ చుట్టూ కంచ లేక ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ వెనక భాగంలో ఈ ట్రాన్స్ పార్మర్ చుట్టూ కంచ లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉందన్నారు. రోడ్డుకు పక్కనే ఉన్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఏదైనా సమస్య ఎప్పుడైనా జరగచ్చని పేర్కొన్నారు. దాంబర్ రోడ్డు మార్గంలో ప్రయాణించే వ్యక్తులు అదుపుతప్పి ఈ ట్రాన్స్ పార్మర్ కు తగిలితే ప్రమాదవశాత్తు జరగరాని సమస్య జరిగే అవకాశం ఉందని ఆరోపించారు. ప్రమాదం జరిగితే తప్ప అధికారులు చర్యలు తీసుకోరా అని గ్రామస్తులు పేర్కొన్నారు. పాఠశాలకి వచ్చే విద్యార్థులు రోడ్డుపైకి వెళితే ట్రాన్స్ పార్మర్ పరిసర ప్రాంతాలలో సంచరించినప్పుడు విద్యుత్ షాక్ తగిలే అవకాశం ఉందన్నారు. ఈ ట్రాన్స్ పార్మర్ చిన్నపిల్లలకి కూడా అందే ఎత్తులో ఉండటం అత్యంత ప్రమాదకర మనిపేర్కొన్నారు. సమస్య జరిగిన తర్వాత పరిష్కరించడం కాకుండా ముందే సమస్య రాకుండా పరిష్కరించాలన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్ పార్మర్ చుట్టూ కంచె వేయించాలని గ్రామస్తులు కోరారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

**ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలి**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త




శేరిలింగంపల్లి జోనల్ స్థాయిలో ఆయా శాఖలతో సమన్వయ సమావేశం జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జోనల్ కార్యాలయంలో జరిగింది . సమన్వయ సమావేశానికి పోలీసు, ట్రాఫిక్, ఇంజినీరింగ్ ,ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, రెవిన్యూ, విద్యుత్, బయోడైవర్సిటీ, పట్టణ ప్రణాళిక, ఎస్ఆర్‌డీపీ,జలమండలి, హెచ్ఆర్‌డీసీఎల్,హెల్త్, పారిశుద్ధ్యం సహా పలు విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ సమన్వయ సమావేశానికి పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పలు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నానాటికీ పెరుగుతున్న జనాభా ట్రాఫిక్ వాహనాల వినియోగం ప్రజా సౌకర్యాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా కృషి చేయటం ద్వారా మరిన్ని సత్ఫలితాలు నమోదవుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే ప్రాంతంగా ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్నందున సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను మరింతగా వేగవంతం చేయాలన్నారు. రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, రహదారులపై గుంతలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని , సమన్వయం లోపిస్తే ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని పీఏసీ ఛైర్మన్ గాంధీ పేర్కొన్నారు. ప్రధాన రహదారులపై ఉన్న ఫుట్ పాత్‌ల ఆక్రమణలను తొలగించాలని,పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని,చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృదిని చేపట్టాలని సూచించారు. గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ వరకు వంద ఫీట్ల రోడ్డు, శ్రీదేవీ థియేటర్ రహదారి విస్తరణ సహా లింక్ రహదారుల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని , అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ స్పష్టం చేసారు.

లిజోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ రహదారుల విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంబాల మార్పును వేగవంతం చేపట్టాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి గాను జంక్షన్‌లను మరింతగా విస్తరించాలని, ఉపయోగంలో లేని, ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న బస్సు షెల్టర్ల తొలగించనున్నామన్నారు. లింగంపల్లి రస్తాలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లింగంపల్లి రస్తా నుంచి కూకట్‌పల్లి వరకు సర్వీసు రోడ్డును నిర్మించాలని జోనల్ కమీషనర్ పేర్కొన్నారు. పలు చెరువులలో డ్రైనేజీ నీరు కలుస్తున్నందున డైవర్షన్ చానళ్ల ద్వారా మురుగు నీటిని డ్రైనేజీలలోకి దారి మళ్లించాలన్నారు. దుర్గం చెరువు వాకింగ్ ట్రాక్‌పైకి డ్రైనేజీ నీరు చేరి వాకర్లకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నందున తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. జలమండలి అధికారులు ఎప్పటికపుడు క్షేత్రస్థాయిలో తరచూ లీకవుతున్న డ్రైనేజీలకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని, సమస్య పునరావృతం కాకుండా చూడాలన్నారు. పటాన్ చెరు ఆర్‌సీపూర్, యూసుఫ్‌గూడ సర్కిళ్ల పరిధిలో చెరువుల సుందరీకరణ, జంక్షన్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జడ్‌సీ సూచించారు. పాదచారుల సౌకర్యం కోసం నిర్మించిన ఫుట్ పాత్‌లపై నెలకొన్న ఆక్రమణలను జీహెచ్ఎంసీ పోలీసు ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో తొలగించాలని, వాటిని పునరుద్ధరించాలన్నారు. పలు విభాగాల అధికారులు పూర్తిస్థాయి సమన్వయంతో పని చేసి క్షేత్రస్థాయి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రధానంగా ట్రాఫిక్ సమస్యల్లేకుండా చూడాలన్నారు. సమన్వయ సమావేశంలోని అంశాలపై తగు పురోగతిని నిర్ణీత గడువులోగా చూపించాలని, తరచూ సమీక్షల ద్వారా మరింత మెరుగైన పరిస్థితుల కల్పనకు కృషి చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఈ సమావేశంలో పలు విభాగాల అధికారులు జి హెచ్‌ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి గాదరి కిషోర్‌కు లేదు

**- మార్త కృష్ణమూర్తి**

**-గాదరి కిషోర్ నీలాగా మా నాయకుడు ఇసుక దందా దొంగ నోట్ల వ్యాపారం చేయలేదు.**

**-నయీంతో భూదందాలు ఆక్రమణలు అందుకే డాక్టరేట్ వచ్చింది.**

**-నీపై మర్డర్లు మానభంగాలు దోపిడీ కేసులు రౌడీ షీటర్ కేసులు ఉన్నది నిజం కాదా.**

**-తుంగతుర్తి లో ఏ దళిత బిడ్డను అడిగిన ఈ చరిత్ర చెబుతారు దళిత ద్రోహి.**

మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 25

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మండల కేంద్రం మద్దిరాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి గాదరి కిషోర్ కు లేదు అని అన్నారు మా నాయకుడు తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు ఆపద్బాంధవుడు ప్రజల మనిషి మలిదశ ఉద్యమంలో పదవిని సైతం త్యాగం చేసిన మహా నాయకుడు ప్రజా సేవకుడు 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా క్రమశిక్షణ కలిగిన నాయకుడు అటువంటి నాయకున్ని ఇష్టానుసారంగా నోటికి వచ్చినట్లు అసభ్య పదజాలంతో మాట్లాడితే ఊరుకోం కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు నీ నాలుక కు వాతలు పెట్టడం ఖాయం అని మండిపడ్డారు మళ్లీ ఇలాంటి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే తుంగతుర్తి లోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా తిరగనీయం తరిమి తరిమి అని అన్నారు నీవు వాడిన మాటలు వెంటనే వెనక్కు తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలి లేని పక్షంలో నీ ఇంటిని ముట్టడిస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్ మాలారపు కృష్ణ మాలారపు వెంకన్న మాలారపు కాశయ్య దండెంపెల్లి ఉమేష్ కసనబోయిన శేఖర్ రాంపాక ఉపేందర్ నాగయ్య చామకూరి నరేష్ మేడుదుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రామ్ లీలా మైదానంలో నిర్వహిస్తున్న రైతు ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం పొందుర్తి చౌరస్తా వద్ద ఆ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బిఆర్ఎస్ కామారెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.కె.ముజీబోద్దిన్ తో పాటు నాయకులు కేటీఆర్ ను కలిశారు. అదిలాబాదు లో నిర్వహిస్తున్న రైతు ధర్నాలో పాల్గొనేందుకు భారీ ఎత్తున కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గాల నుండి నాయకులు, ప్రజలు, కార్యకర్తలు తరలి వెళ్లారు.



# ఇష్టం వచ్చినట్టు నడిపిస్తున్న పిడిఎస్ బియ్యం దుకాణాలు

### పక్కదారులు పడుతున్న పిడిఎస్ బియ్యం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీలో గల శ్రీ శివ సాయి ట్రేడర్స్ వ్యవసాయ పంటల ఉత్పత్తి పేరుతో షాపును నెలకొల్పి పేరుకు మాత్రమే మక్కలు , వడ్లు, చింతపండు ,చింత గింజలు, నూకలు కొంటున్నామని చెప్పడం జరుగుతుంది. కానీ ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి పిడిఎస్ బియ్యాన్ని కొంటున్నారు, ఇంత జరిగిన సివిల్ సప్లై అధికారులు పట్టించుకోవడం లేదు. కనీసం తనిఖీలు కూడా లేదు. లైసెన్స్ తీసుకోవడం ఒకటి వారు నడిపించే దందా మరొకటి పక్కదారి పడుతున్న పిడిఎస్ బియ్యాన్ని అధికారులు పట్టించుకోకపోవడం లేదు. ఇప్పటికైనా ఇలా కామారెడ్డి పట్టణంలో విచ్చలవిడిగా నూకలు, వడ్లు, చింతపండు, చింత గింజల పేర్లతో గల్లీకో దుకాణలు నడిపిస్తున్నారు. ఇలాంటి వారి పైన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# జనాభా లెక్కలు చేసే దానిపైన సోషల్ ఎకనామిక్ సర్వే నిర్వహించబడును





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలో గురువారం సామాజిక స్థితి మరియు కుల గణన 2011 సెన్సెస్ ప్రకారం జనాభా లెక్కలు చేసే దానిపైన ఇప్పుడు సోషల్ ఎకనామిక్ సర్వే నిర్వహించబడునని దానికి గాను మండలంలో ప్రతి 150 కుటుంబాలకు ఎన్నమనేటర్ మరియు 1500 కుటుంబాలకు ఒక సూపర్వైజర్ నియమిస్తూ జిల్లా ప్లానింగ్ అధికారి గారు తెలపడం జరిగింది. దానికడంగా ఈరోజు మండల పరిషత్ కార్యాలయం బిబిపేట్ తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ నరేందర్, మండల విద్యాశాఖ అధికారి అశోక్, మండల సూపర్వైజర్ మంగ ఐసిడిఎస్ మరియు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఐకెపి సీసీలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మొట్టమొదటిగా అన్ని గ్రామాల్లో ఈ సర్వేను 30 రోజుల్లో పూర్తి చేయుటకు ప్లాన్ తయారు చేసుకోవడం తద్వారా ఎలిమినేటర్ కు ప్రతిరోజు 15 నెలలో చొప్పున 10 రోజుల్లోపుట సమాచార సేకరణ మరియు ఆన్లైన్ ఎంట్రీ చేసి పూర్తి చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ తరపున కొక్కుల బాలరాజు సహాయం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్నసిరిసిల్ల వేములవాడ పట్టణం మార్కండేయ నగర్ లో నివసిస్తున్న తాటికొండ మంజుల-సురేష్ దంపతుల కుమారుడు వికలాంగుడు ఆ బాబు కోసం తల్లిదండ్రులు ఇప్పటికే సుమారుగా 15 లక్షల వరకు ఖర్చు చేశారు. ఆ బాబు నడవలేడు మాట్లాడలేడు కూర్చోలేడు ఆ తల్లి దండ్రుల బాధ చెప్పుకోలేనిది. అయినా కూడా ఆ తల్లి ఒక్కగానొక్క కొడుకును అన్నీ తాను అయి ప్రతీ రోజు వికాలంగుడు అయిన కొడుకు ను కంటికి రెప్పలా చూసుకుంటుంది. వారి కుటుంబం కి 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఏదైనా సహాయం చేద్దాం అని ట్రస్ట్ సభ్యులు కొక్కుల బాలకృష్ణ అడిగారు. వెంటనే ట్రస్ట్ సభ్యులు స్పందించి మార్కండేయ నగర్ లో కిరాయికి ఉంటున్న వాళ్ళ ఇంటికి వెళ్లి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు హింగే శివం కొక్కుల బాలకృష్ణ బాయి సుమన్ శర్మ పాల్గొన్నారు ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్ లో ఎవరికైనా ఏదయినా సహాయం కావాలి అంటే 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా ముందు ఉంటుంది అని తెలిపారు.

# భిక్ నూర్ మండల మహిళ సమాఖ్యా సమావేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భిక్ నూర్ మండల మహిళ సమాఖ్యా సమావేశంలో మరియు బుధవారం రాజంపేట మండలంలోను మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమాల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు(మోసాలు), బాల్య వివాహాలు, మానసిక ఆరోగ్యం అంశాల పై సమావేశంలో పాల్గొని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సొలంకి రవళి మాట్లాడుతూ ఒకప్పుడు మహా నగరాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు పట్టణాలకు, మండలాలకు, గ్రామాలకు ఇంటిలోకి వచ్చింది మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు. ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. భావి భారతం ఆరోగ్య భారత దేశం గా నిర్మిద్దాం అని చెడు అలవాట్లకు వ్యసనాలకు గురి కాకుండా తల్లి దండ్రులు నిరంతరం పిల్లలని పర్యవేక్షించాలని తెలిపారు, సామజిక మాధ్యమాల వినియోగం నేటి పరిస్థితులలో విపరీతంగా పెరిగిపోయింది విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు. ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేలా చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోనే విధంగా తల్లిదండ్రులు మనోధైర్యం నింపాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటిపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదు అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదు తస్కరించే అవకాశాలు ఉన్నాయి. సైబర్ నేరాల గురించి ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు. సైబర్ నేరం వల్ల మోసపోయాను అని తెలిస్తే వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయడం లేదా సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో కూడా పిర్యాదు చేయవచ్చు. వెంటనే పిర్యాదు చేయడం వల్ల పోయిన డబ్బును తీసుకు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మనిషికి ఆరోగ్యం చాల ముఖ్యమైనది మొదటిది శారీరక, రెండవది మానసిక ఆరోగ్యం, మూడవది సామాజిక ఆరోగ్యం శరీరంలో అవయవాలు అన్ని సక్రమంగా వాటి పని అవి చేసుకుంటూ ఉంటే శారీరకంగా ఆరోగ్యంగా, కానీ మానసికంగా ఆరోగ్యంగా ఉన్నది కొలమానం ఒత్తిడి లేకుండా, చిన్న చిన్న విషయాలకు కోపగించుకోవడం, పని భారం మరియు పని చేస్తున్న సమయంలో సమయానికి పని కాకుంటే అధికారులు కొప్పడతారని, చిన్న చిన్న విషయాలకు గొడవపడి ఒంటరిగా ఉండడం,విద్యార్థులు చదువులో వెనకబడటం, పరీక్షల్లో తప్పడం ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు చేయడం మానసికంగా ఆరోగ్యంగా లేని కారణంగా ఇలాంటివి ఉన్నప్పుడు మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించాలి లేదా టెలి మానస్ సేవలు ఉచిత కాల్ సదుపాయం 14416, సామాజిక ఆరోగ్యం ఇరుగు పొరుగు వారు ఆరోగ్యంగా ఆనందంగా సంతోషంగా జీవిస్తే మనం కూడా అలలనే జీవిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, ఎపీఎం శ్రీనివాస్, సంస్థ ప్రతినిదులు సాయి శ్రద్ధ, ఐశ్వర్య బాయి,వివిధ గ్రామాల అధ్యక్షులు, సి సిలు తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





సంప్రదాయ పంటల సాగుతో పాటు పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున మాచారెడ్డి మండల కేంద్రంలోని డ్రాగాన్ పండ్లతోట, కొత్త పల్లి గ్రామంలోని నర్సరీ, సోమార్ పేట్ లోని వరి ధాన్యం కేంద్రం, మాచారెడీ లోని సారీ సెంటర్, లక్ష్మీ రావుల పల్లి లోని డైరీ ఫాం లను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కువ నీటి వినియోగం, తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఎక్కువ సంపాదన కలిగిన డ్రాగన్ ఫ్రూట్స్ సాగు పై రైతులను ప్రమోట్ చేయాలని సూచించారు. కేవలం 45 రోజుల్లోనే పంట దిగుబడి వస్తుందని అన్నారు, తన ఎకరం పొలంలో పండిస్తున్న పంటను 2 టన్నుల డ్రాగన్ ఫ్రూట్ ను ఇప్పటి వరకు అమ్మి 3 లక్షల రూపాయలు సంపాదించామని లబ్ధిదారు యాసీన తెలిపారు. మహిళా శక్తి పథకం క్రింద మహిళా సంఘం నుండి 3 లక్షల రూపాయలు రుణం తీసుకుని డ్రాగన్ ఫ్రూట్ సాగుచేయడం జరుగుతున్నదని తెలిపారు. ఒకసారి పంటను వేస్తే 20 సంవత్సరాల పాటు పంట వస్తుందని తెలిపారు. అనంతరం కొత్తపల్లి లోని పట్టు పురుగుల యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అదే గ్రామంలో నాలుగు ఎకరాల భూమిలో కూరగాయలు, పండ్లు, చేపల పెంపకం చేపడుతున్న బోడ శ్రీకాంత్ తన తల్లి పేరున మహిళా సంఘం నుండి లక్ష రూపాయలు రుణం తీసుకుని పంటల సాగు చేసున్ననని తెలిపారు. సంవత్సరానికి సుమారు 5 నుండి ఆరు లక్షల రూపాయలు సంపాదిస్తున్నమని , తన కుటుంబ సభ్యులే పనులు చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం సొమార్ పేట్ లో ఐ.కే. పి. వారిచే వరి ధాన్యం కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. వరి ధాన్యాన్ని ఆర బెట్టి కేంద్రానికి తీసుకు వచ్చే విధంగా రైతులకు తెలియజేయాలని అన్నారు . గోదాం నిర్మాణానికి మహిళా సంఘానికి భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరారు. అనంతరం మాచా రెడ్డి గ్రామంలో మహిళా సంఘం నుండి, మహిళా శక్తి పథకం క్రింద బ్యాంక్ లింకేజ్ క్రింద 3.75 లక్షల రుణం తీసుకొని సారీ సెంటర్, చెప్పుల దుకాణం నడిపిస్తున్న తస్లీమా బేగం దుకాణాన్ని కలెక్టర్ సందర్శించి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ రావుల పల్లె గ్రామంలోని తుమ్మ రవళి మహిళా శక్తి పథకం క్రింద మహిళా సంఘం నుండి రుణం తీసుకొని పాల ఉత్పత్తి, వ్యాపారం ప్రారంభించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజూ 12 లీటర్ల పాలు తీస్తున్న మని, ప్రతీ పది రోజులక రు. 7500/- సంపాదిస్తున్న మని తెలిపారు.బ్యాంకు లింకేజ్ క్రింద తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆదాయ మార్గాలు ఎంచుకొని ఆ దిశగా వ్యాపారాలు నిర్వహించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ రావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహ రావు , తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ , పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు: కేటీఆర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కాంగ్రెస్ పాలనలో ఎవరు సంతోషంగా లేరని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ఆయన గురువారం నాడు హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ లో జరిగే పోరుబాటకు వెళుతున్న సమయంలో డిచ్ పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్న పోలీసు భార్యలు మాజీ మంత్రి కేటీఆర్ ను అడ్డుకున్నారు తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ ను వేడుకున్నారు. వారి విజ్ఞప్తి మేరకు అసెంబ్లీలో చర్చిస్తామని తప్పకుండా న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కేటీఆర్ వెంట ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఉన్నారు. కాగా అదిలాబాదులో రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న మాజీ మంత్రి కేటీఆర్ ను గురువారం జిల్లా భారత రాష్ట్ర సమితి నేతలు కలిసి స్వాగతం పలికారు. సదా శివా నగర్ మండలం కుప్రియాల్ స్టేజి వద్ద ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. ప్రజలు అన్ని ఆలోచిస్తున్నారని త్వరలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి కొంతమందికి చేసి చేతులు దులుపుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటికీ రెండు పంటలైన రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# వరి ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి: జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



వరి ధాన్యం సేకరణకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో వానా కాలం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2,320-00 , సాధారణ రకానికి రూ. 2300-00 , సన్నారకం వడ్లకు అదనంగా రూ.500/- చెల్లిస్తున్నదని తెలిపారు. సన్నరకం ధాన్యం గుర్తించడానికి సన్నరకం ధాన్యం నింపిన బస్తాలకు ఎర్రదారంతో కుట్టి ఎస్ అనే అక్షరం ముద్రించాలనీ ఆదేశించారు. దొడ్డురకం ధాన్యం బస్తాలకు ఆకుపచ్చ దారంతో కుట్టాలని సూచించారు. రెండింటినీ వేరు వేరు లారీల్లో నింపి మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీటి వసతి, ఎండ నుంచి రక్షణ కోసం టెంట్లు ఏర్పాటుచేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, జిల్లా సహకార అధికారి రాం మోహన్, డి. పి.ఎం.రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో అందించే మౌలిక సదుపాయాలు ఇవేనా?

- పెన్ను పట్టవలసిన పిల్లలకు ఎంత కష్టం
- నిద్రలో ఉన్న పాలకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి ఏడాదికి లక్ష 25 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నాం అంటూ ముఖ్యమంత్రి మొదలుకొని, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల మాటలు ఇవి. పాలకులారా ఒక్కసారి ఈ చిత్రం చూడండి.. వసతి గృహాల్లో మీరు అందిస్తున్న మౌలిక వసతులు ఏందో ఒక్కసారి చూస్తే తెలుస్తుంది. మీరు ఏమైనా సరే కూర్చుని వదిలి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించరు. కనీసం ఈ చిత్రంలో ఎస్సీ వసతి గృహ బాలురు మంచినీళ్ల కోసం పడుతున్న పాట్లు చూసి కళ్ళు తెరవండి. ప్రజలు ప్రజాసేవ కోసం మిమ్మల్ని గెలిపిస్తే గద్దెనెక్కిన పాలకులారా మీ నియోజకవర్గంలోని విద్యార్థుల సమస్యలు పట్టవా? మూడు దశాబ్దాల కాలంగా బాన్సువాడ నియోజకవర్గం రారాజుగా ఏలుతున్న బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో 90 మంది విద్యార్థులు చదువుతుండగా వారి మంచినీళ్ల కోసం కనీసం 30 ఏళ్ల కాలంలో ఏనాడైనా బోరు వేసావా? ఈ 30 ఏళ్ల కాలంలో బోరు వేస్తే ఈ దళిత బిడ్డలకు ఈ కర్మ పట్టేది కాదు కదా? బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి ఎస్సీ వసతి గృహంలో మంచినీటి కటకట విద్యార్థులను వేధిస్తుంది. మిషన్ భగీరథ నీళ్లు వస్తేనే వాళ్లకు త్రాగడానికి, స్నానాలకు. లేకుంటే బకెట్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ నుంచి నీటిని తీసుకోవాల్సిన పరిస్థితి ఆ దళిత బిడ్డలకు ఈ పాలకులు కల్పిస్తున్నారు. కనీసం పాలకులకు చిత్తశుద్ధి లేకున్నా, సంబంధిత శాఖ అధికారులకు ఏం చేస్తున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విమర్శలు తలెత్తుతున్నాయి. తమకు చదివించే ఆర్థిక స్తోమత లేక వసతి గృహాల్లో తమ పిల్లల్ని వేసి ఉన్నత చదువులు చదివించి వారి బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని వసతి గృహాల్లో పెడితే వారికి కనీస మంచినీళ్లు ఇవ్వని ఈ పాలకులు, ఈ అధికారులు ఎందుకు అంటూ ప్రశ్నిస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులుహా కోటగిరి ఎస్సీ వసతి గృహంలో 90 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి సొంత భవనం ఉంది. కానీ 90 మంది విద్యార్థులు వసతి గృహం లో కనీసం బోరు వేసి వారికి మంచినీళ్లు అందిద్దాం అన్న ఆలోచన పాలకులకు గాని, అధికారులకు కానీ కలగకపోవడం వల్ల, బుధవారం మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం విద్యార్థులు బకెట్లు పట్టుకొని అతి కష్టంగా నీటిని మూసుకుంటూ రావడం పలువురిని హృదయాలను కలిసి వేసింది. వసతి గృహంలో బోరు ఉంటే ఈ దుస్థితి ఉండదని, కానీ పాలకులు, అధికారులు వసతి గృహంపై శ్రద్ధ చూపకపోవడం వల్ల విద్యార్థులు పడుతుందా కష్టాలు ఎన్ని అన్ని కావు.. బాన్స్వాడ ఎమ్మెల్యే ఇప్పటికైనా వీరి కష్టాలను చూసి వసతి గృహంలో బోరు వేసి వారికి తాగునీటి వసతి కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం

**మృతి చెందిన తిరుపతయ్య కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం**

**మాజీ కార్పొరేటర్ తోటరామారావు**



**ఖమ్మం అక్టోబర్ 24:**
సెప్టెంబర్ లో సంభవించిన వరద ముంపులో బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, బాధితులకు తక్షణమే ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ తోటరామారావు ఆరోపించారు. స్థానిక 47 డివిజన్ మంచి కంటి నగర్లో వరద ముంపు బాధితుడైన వేముల తిరుపతయ్య (40) గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు తిరుపతయ్య కుటుంబానికి తోట రామారావు 5 వేలు రూపాయలను ఆర్థిక సహాయం చేసి భౌతికగాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వరద వచ్చిన దగ్గర నుండి ఈరోజు వరకు సుమారు 18 మంది మృతి చెందారని అన్నారు వరద బాధితులైన వీరి కుటుంబాలకు ఇంతవరకు ప్రభుత్వం నుండి ఉండవలసిన ఆర్థిక సహాయము ఇంతవరకు అందలేదన్నారు. మృతి చెందిన 18 కుటుంబాల వారికి ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షలు చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు వరద వచ్చిన దగ్గర నుండి 47 48 49 డివిజన్ ప్రజలకు దగ్గరుండి తనకు తోచినంత ఆర్థిక సాయం అందించడంలో ముందు వరుసలో ఉన్నానని అన్నారు. నిత్యవసర సరుకులు కూరగాయలు పండ్లు దుప్పట్లు వైద్య సదుపాయం కూడా చేయించానని అన్నారు ఈ మూడు డివిజన్లో పట్టించుకోలేదని ఈ సందర్భంగా వారు అన్నారు ఆ 18 కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి వెంటనే వారిని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఘంటసాల గోపాల్ ఎలక మధు రెడ్డి గుంజ వెంకట్ పోరీల గోపి గుంజ లింగమ్మ గుంజా వెంకటమ్మ తమ్మిశెట్టి రాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ

**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ -ఎస్ ఐ మారుతి**





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో విద్యార్థుల కు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్టు ఎస్ఐ మారుతీ తెలిపారు ఈ సందర్భంగా రూరల్ ఎస్ ఐ విద్యార్థులకు పోలీస్ శాఖలో అమలు అవుతున్న ఆధునాథ సాంకేతిక పరిజ్ఞానం గురించి రిసెప్షన్ విధులు ఫింగర్ ప్రింట్ బ్లూ కోల్ట్, డయల్ 100 షీ టీం భరోసా సెంటర్ గంజాయి కిట్ పని తీరు పోలీస్ శాఖలో ఉపయోగిసస్తున్న ఆయుధాలు పోలీస్ రికార్డ్స్ పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డైలీ మార్కెట్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని డైలీ మార్కెట్, సుభాష్ రోడ్ లను గురువారం మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. సుభాష్ రోడ్ లో ఉన్న ట్రాఫిక్ సమస్య నివారించేందుకు మున్సిపాలిటీ చర్యలు చేపడ్తమని మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు చిరు వ్యాపారస్తులు రోడ్డు మీద ఉండకుండా చూడాలన్నారు. ప్రజలు ఇబ్బందుల పాలు కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని చిరు వ్యాపారులకు రైతు బజార్లో స్థలాలలో పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత,పట్టణ టౌన్ సిఐ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్సై శ్రీరామ్,కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు,మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం (ఎర్రుపాలెం), అక్టోబర్ 24:**
ఇందిరా మహిళా డైరీ లాభసాటిగా నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డైరీని సందర్శించి మహిళా పాడి రైతులతో పాల వ్యాపారంపై, రోజు వారీ పాల అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా డైరీకు ఎన్ని గ్రామాల నుంచి ఎంత మంది పాడి రైతులు పాలు అందిస్తున్నారు, లీటర్ పాలకు ఎంత చెల్లిస్తున్నాం, పాల రవాణా ఎలా జరుగుతుంది, లీటర్ పాల ఉత్పత్తికి అవుతున్న ఖర్చు, పాలను ప్రాసెసింగ్ చేసే డైరీకి ఎంతకు అమ్ముతున్నది మొదలగు వివరాలను మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ డైరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని, మనకు మంచి లాభాలు వస్తేనే మన స్వయం సహాయక సంఘాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. మంచి కొవ్వు ఉన్న పాలు పోసే పాడి రైతులు ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తున్నారనే వివరాలు తెలుసుకుని మిగిలిన పాడి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సంఘ సభ్యులకు ఆదాయం ఎలా పెంచాలి అనే ఆలోచనతో మనమంతా పని చేయాలని అన్నారు. పాలలో ఒక కొవ్వు శాతం పెరిగితే 8 రూపాయల ధర పెరుగుతుందని, ఈ అంశాన్ని పాడి రైతులు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. స్వయం మహిళా సంఘం పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ కోసం మొత్తం 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. డైరీ నిర్వహణ వ్యాపారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలని అన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలని, సాంకేతిక అంశాలతో కూడిన శిక్షణ అందించాలని అన్నారు.
పాల వ్యాపారం ద్వారా ప్రతి మహిళ నెలకు దాదాపు 15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా సమాఖ్య నుంచి కొంతమంది సభ్యులను, పాడి రైతులను ఎంపిక చేసి త్వరలో గుజరాత్ అమూల్ డైరీ పరిశీలనకు పంపడం జరుగుతుందని, అక్కడ వ్యవస్థను పరిశీలించి ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపార యూనిట్ల స్థితిగతుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు వ్యాపార ఆలోచనా విధానం పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీచర్ల భర్తీ జరిగిందని, ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించామని, ఆంగ్ల విద్యా బోధన కూడా జరుగుతుందని, ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ శారద, ఇందిరా మహిళా డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, ఏ.పి.ఎం. కె. వేంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, మహిళా పాడి రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికలముందు ఇచ్చిన6 గ్యారెంటీలు అమలు చేయాలి

**రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి.**

**రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**






నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:- కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ స్కీం లను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురం ప్రియదర్శిని ఐటిఐ కాలేజీలో జరిగిన సిపిఎం పార్టీ సూర్యాపేట వన్ టౌన్ మహాసభకు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, గండమల్ల భాగ్యమ్మ, షేక్ సైదులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదుఅన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు మామిడి పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యాపేట వన్ టౌన్ లో ఈ మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాల నివేదికను వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ, సారగుండ్ల వెంకులు, అనుములపూరి బిక్షం, సంధ్యారాణి లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,మట్టి పెల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నరసింహారావు, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మామిడి సుందరయ్య, మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య,కప్పల సత్యం, షేక్ సైదులు, గండమల్ల భాగ్యమ్మ, పిట్టల రాణి, గుండెపురి శశిరేఖ,పోతురాజులక్ష్మి,షేక్ గౌస్, ఒట్టే ఎర్రయ్య, మాధగోని మల్లయ్య, ఏర్పుల శేఖర్, రావుల నాగరాజు, రాచూరి జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ పోలీసుల రక్తదాన శిబిరం

**ప్రాణాపాయ స్థితిలో రక్తం అందుబాటులో లేక మరణాలు**

**గుర్తించి లయన్స్ క్లబ్ రక్తదాన శిబిరం**

**రక్తం లేక ఎవరి ప్రాణాలు పోవద్దనేదే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం**

**పోలీసులు లయన్స్ క్లబ్ సభ్యులు కలిసి 100 మంది రక్తదానం**

**రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేసిన డిఎస్పి గిరిబాబు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**






**దేవరకొండ నీలగిరి వార్త**
పోలీసుల అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 పురస్కరించుకొని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం స్థానిక లయన్స్ భవన్లో డి.ఎస్.పి గిరిబాబు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ సిఐలు ఎస్ ఐలు లయన్స్ సభ్యులు తో కలిసి ప్రారంభించారు. వంద కి పైగా దాతలు రక్తము అందించగా వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి 50 కేజీలు బరువు ఉన్న ప్రతి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం అందించవచ్చని తెలిపారు. రక్తం అందించిన వారికి ఆపద సమయంలో తిరిగి సంబంధిత బ్లడ్ గ్రూపు అవసరం ఉన్నవారికి రక్తం అందించడానికి లయన్స్ క్లబ్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని ఆపద సమయంలో రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని దేవరకొండ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని గర్భిణీలకు సైతం రక్తం అందక తల్లి బిడ్డ మరణించిన సంఘటనలు ఉన్నాయని దానిని దృష్టిలో ఉంచుకొని లయన్స్ క్లబ్ పోలీసుల సహకారంతో అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పి గిరిబాబు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ జోన్ చైర్మన్ వన%శీ% బిక్షమయ్య, సెక్రటరీ సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్ లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, ఎం జె ఎఫ్ డాక్టర్ పిజే శాంసన్, చీదేళ్ల వెంకటేశ్వర్లు , పగిడిమర్రి శ్రీనివాసులు, తిప్పర్తి రుక్మారెడ్డి, వనం శ్రీనివాసులు ,నీల బుచ్చయ్య కుంచకూరి లక్ష్మణ్ కర్నాటి గోవర్ధన్, లకుమారపు మల్లయ్య,దేవరకొండ సీఐ నరసింహులు దేవరకొండ రూరల్ సీఐ సురేష్, కొండపల్లి సిఐ ధనంజయ, నాంపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్సైలు అజ్మీరా రమేష్, కోటేశ్వర్, విల్సన్ ,వెంకటయ్య ,సతీష్, రాజు, హరి, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 తుది గడువు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్24:**
జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని, ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. గురువారం నాటికి 172 సీట్లలో 119 సీట్లు భర్తీ కాగా, 53 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ఏ.టి.సి. అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ %డ% డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ఆన్ లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రక్తదానం ఇతరులకు ప్రాణదానం అవుతుంది

**నీలగిరి వార్త**
పోలీస్ అమరవీరుల సంస్మరణ ఉత్సవాల సందర్భంగా (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్) కోటేశ్వర రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుందని, తలసేమియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, ప్రతీ ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమ వంతు సహయముగా రక్తదానం చేయడం అనేది ఒక సామాజిక కార్యక్రమం అని, ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. ఈ రక్తదాన శిబిరంలో ఆర్మ్డ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య, ట్రాఫిక్ ఎ.సి.పి నారాయణ, పోలీస్ యునిట్ ఆఫీసర్ డాక్టర్ సరళ, కర్ప రవీంధర్ ( ట్రెజరర్ ), పోలీస్ హాస్పటల్ సిబ్బంది దేవగౌడ్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రత్యేకంగా టౌన్ సి.ఐ శ్రీనివాస్ రాజ్, టౌన్ -1 ఎస్.హెచ్.ఓ రఘుపతి, ఆర్.ఐ (ఎమ్.టి.ఓ) యు. తిరుపతి, ఎ.ఆర్.ఎస్.ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోమ్ గార్డ్లు తదితరులు రక్తదానం చేశారు.